మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
శుక్రవారం - 17 - ఏప్రిల్ - 2026 : పేజీలు 8

# నేర నియంత్రణకు సాంకేతికతే బలం..

○ డ్రోన్లు, సీసీ కెమెరాల వినియోగంపై దృష్టి... ○ జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్



**చెన్నేకొత్తపల్లి ఏప్రిల్ 16 మనం న్యూస్ :** జిల్లాలో నేర నియంత్రణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ తెలిపారు. డ్రోన్లు, సీసీటీవీ కెమెరాల వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించి నేరాలను అరికట్టడంలో ముందడుగు వేస్తున్నామని పేర్కొన్నారు. సిఎస్ఆర్ ఫండింగ్‌లో సి కే పల్లి గ్రామానికి

మిగతా 2లో

## రాష్ట్ర మంత్రి టీజీ భరత్‌కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం ఏప్రిల్ 16 మనం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ రాయదుర్గం పట్టణ పర్యటనలో భాగంగా ఆయనకు ఘన స్వాగతం లభించింది. పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి సాదరంగా ఆహ్వానించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలుఅనంతరం మంత్రి వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయాన్ని, స్థానిక జంబుకేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. అక్కడ వేద పండితులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనాలు

మిగతా 2లో



## యావత్ మహిళా లోకం

# గర్వించే రోజు ఇది





**రాప్తాడు,ఏప్రిల్ 16,మనంన్యూస్:** పార్లమెంట్ లో మహిళా నారీ శక్తి వందన్ అధినియం బిల్లు ప్రవేశపెట్టడం.. దేశంలో యావత్ మహిళా లోకం గర్వించే రోజుగా నిలిచిపోతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అభివర్ణించారు. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెడుతున్న నేపథ్యంలో ఆమె సహచర మహిళా ప్రజాప్రతినిధులతో కలిసి ఢిల్లీకి వెళ్లారు. ఇందులో భాగంగానే ఉదయం ఢిల్లీలోని ఎంపీ లావు కృష్ణదేవరాయలు నివాసంలో అల్పాహారం విందుకు హాజరయ్యారు. ఆ తర్వాత పార్లమెంట్ ఆవరణంలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తో భేటీ అయ్యారు. మంత్రి సీతారామన్ అందరినీ ఎంతో ఆప్యాయంగా పలకరించారు. మహిళా బిల్లు ప్రవేశపెట్టిన నేపథ్యంలో తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా ఎమ్మెల్యే పరిటాల సునీత సహచర ప్రజాప్రతినిధులతో కలిశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే సునీతను ఆప్యాయంగా పలకరిస్తూ కుటుంబ యోగక్షేమాలు తెలుసు కున్నారు. ఆ

మిగతా 2లో

- ✦ పార్లమెంట్‌లో మహిళా బిల్లుపై ఎమ్మెల్యే పరిటాల సునీత హర్షం
- ✦ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, పెమ్మసాని,రామ్మోహన్ నాయుడుతో భేటీ
- ✦ పలువురు ఎంపీల ఇళ్లలో ఆత్మీయ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత
- ✦ మహిళా ఎమ్మెల్యే, ఎంపీలతో కలిసి సందడిగా గడిపిన ఎమ్మెల్యే సునీత

# గంజాయి నియంత్రణలపై ప్రత్యేక దృష్టి సారించండి

**అనంతపురం. ఏప్రిల్ 16 మనం న్యూస్ ప్రతినిధి:** క్రైమ్ ఎగనెస్ట్ ఉమెన్, గంజాయి నియంత్రణలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ పి. జగదీష్ సిబ్బందిని ఆదేశిం చారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహిం చారు.జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ అండ్ నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పోక్సో, రేప్ కేసులు, డెకాయిటి వంటి కేసులపై దృష్టి పెట్టాలన్నారు.అలాగే రాబరీ, ప్రాపర్టీ రికవరీలు, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సి.ఆర్.పి.సి కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ నాన్ బెయిలబుల్ వారంట్ కేసులలో దర్యాప్తును వేగవంతం చేయాలన్నారు.సోషల్ మీడియా కేసులు గురించి సర్కిళ్ల వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు సీడీ ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించారు.కేసుల ఛేదింపు, పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు చేశారు. పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేసారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల భద్రతను ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను మొగ్గలోనే తుంచేయడం వల్ల నేరాలు జరుగకుండా కట్టడి చేయవచ్చన్నారు.మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు తగ్గించడంపై దృష్టి పెట్టాలన్నారు. మహిళల భద్రత కోసం

మిగతా 2లో






- ➲ మట్కా, పేకాట,క్రికెట్ బెట్టింగ్ వంటి అనధికార జూదాలు నిర్వహించే క్లబ్‌లపై చర్యలు తీసుకోండి
- ➲ స్త్రీరక్ష పోర్టల్ ద్వారా మహిళల నుండీ వచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వండి
- ➲ ఆపరేషన్ నైట్ సేఫ్టీ, స్టాప్ మైనర్ డ్రైవింగ్ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయండి
- ➲ పేలుడు పదార్థాలు ఇళ్లల్లో ఉంచుకోకుండా నిఘా పెట్టడంతో పాటు వాటి పర్యవసనాలపై ప్రజల్లో అవగాహన కల్పించండి..నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్

## రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు మద్దతుపై దృష్టి పెట్టాలి

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, ఏప్రిల్ 16 మనం న్యూస్ ప్రతినిధి :** రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు మద్దతు ఇవ్వడంపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు.. జిల్లాలో పనిచేస్తున్న 200కు పైగా రైతు-ఉత్పత్తిదారుల సంఘాల విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించడంపై జిల్లా యంత్రాంగం మే 1 నుంచి దృష్టి సారిస్తుంది. గురువారం కూడేరు మండలంలోని ముద్దలాపురంలోని రైతు నేస్తం ఫుడ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ యొక్క అత్యాధునిక చిరుధాన్యాలు, వేరుశనగ విలువ జోడింపు కర్మాగారాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ, జిల్లాలో అరటి ఒక ప్రధాన ఉద్యాన పంట యని అన్నారు.దీనికి

మిగతా 2లో

# రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు మద్దతుపై దృష్టి పెట్టాలి

మొదటిపేజీ తరువాయి...

ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.కూడేరు తహసీల్దార్ ఉదయ భాస్కర్‌తో కలిసి తయారీ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్‌చిరుధాన్యాల బిస్కెట్లు, వేరుశనగ చిక్కీల తయారీ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు.ఆర్.ఎన్.ఎఫ్.పి.సి.ఎల్. డైరెక్టర్ డా.వైవి. మల్లారెడ్డిని విచారించారు. కాగా మల్లారెడ్డి ఆ యూనిట్ ఎదుర్కొంటున్న మార్కెటింగ్ కార్యక్రమాలు, ఇతర ఇబ్బందుల గురించి వివరించారు.జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ సహజ వ్యవసాయాన్ని మరింత ఉధృతంగా ప్రోత్సహించాలన్నారు. అలాగే సామూహిక మార్కెటింగ్, విలువ జోడింపు చేపట్టేందుకు వీలైనన్ని ఎక్కువ రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏకతాటిపైకి తీసుకురావాలన్నారు. యాక్సియన్ ఫ్రాటర్నా ఎకాలజీ సెంటర్‌కు సలహా ఇచ్చారు. “ప్రస్తుతం, అన్ని ఎఫ్.పి.ఓలు విలువ జోడింపులో చాలా తక్కువ వ్యాపారం చేస్తున్నాయన్నారు. దీనిని మెరుగు పరచాల్సిన అవసరం ఉందన్నారు. రూ.6 కోట్ల ఫ్యాక్టరీలో జరుగుతున్న తయారీ నాణ్యతను ప్రశంసిస్తూ రైతు ఉత్పత్తిదారుల కంపెనీని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడారు. అనేక ఉత్పత్తులను తయారు చేస్తూ, దేనిపైనా దృష్టి పెట్టకుండా బలమైన “బ్రాండ్ ఇమేజ్“ను అభివృద్ధి చేసుకోవడానికి బదులుగా, కేవలం రెండు “హీరో“ ఉత్పత్తులపై దృష్టి కేంద్రీకరించి, స్థానిక ప్రత్యక్ష-వినియోగ దారుల అమ్మకాలు, ఎగుమతుల వరకు సాధ్యమయ్యే అన్ని మార్కెటింగ్ మార్గాలను ప్రయత్నించాలని కోరారు. ధృవీకరించబడిన సేంద్రీయ (భాగస్వామ్య హామీ పథకం) కూరగాయలు, వేరుశనగ కోసం ఏ.ఎఫ్.ఈ.సి ఇప్పటికే 175 మంది రైతులతో కలిసి పని చేస్తోందని మల్లారెడ్డి తెలిపారు.అనంతపురం జిల్లాలోని 8 మండలాల్లో 20,000 మంది మహిళా రైతుల ద్వారా సాంప్రదాయ రైతులను సహజ వ్యవసాయ పద్ధతులు పాటించే వారిగా మార్చడాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు వర్షాధార వ్యవసా యంలో ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని, ఏ.ఎఫ్. ఈ.సి ద్వారా రక్షిత నీటిపారుదల పద్ధతిలో ఎలా తగ్గించవచ్చన్నది జిల్లా కలెక్టర్ ఆనంద్ విన్నారు. ఆర్.ఎన్.ఎఫ్.సి.ఎల్, ఇతర సిబ్బంది మురళి, రమేష్, సతీష్, కె.ఎన్. రాధ లు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో సంభాషించారు.





# రాష్ట్ర మంత్రి టీజీ భరత్‌కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, వారు నిరంతరం ప్రజా సేవలో కొనసాగాలని కోరుకుంటూ.. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు గత ఆరు రోజులుగా తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రిటీజీ భరత్, ఎమ్మెల్యేతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అభివృద్ధి పనులు మరియు ప్రారంభోత్సవాలు పర్యటనలో భాగంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యే కాలవశ్రీనివాసులుతో పాటుకదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కూడా పాల్గొన్నారు.అనంతరం పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి, ఎమ్మెల్యేలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు కాదలూరు మోహన్ రెడ్డి, కాలవ సన్నన్న, కురుబ హనుమంతు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్‌హనుమంత రెడ్డి, కార్మిక కార్పొరేషన్ డైరెక్టర్ వెంకట శివుడు యాదవ్, బిజెపి వసుంధర దేవి, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కరేగౌడ్ర మంజునాథ్, కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, జిల్లా అధికార ప్రతినిధి పసుపు లేటి నాగరాజు, మాజీ కౌన్సిలర్లు టశీకశాల హనుమంతు, బండి భారతి, ఆర్యవైశ్య సంఘప్రతినిధులుజయంతి సురేష్, బిసా శ్రీనివాసులు పాల్గొన్నారు.



## నేర నియంత్రణకు సాంకేతికతే బలం..



చెందిన దాత రామ్మూర్తి శాస్త్రి సహకారంతో రూ.7 లక్షల విలువైన 49 సీసీటీవీ కెమెరాలు, సోలార్ ప్యానెల్లు, సిమ్ కార్డులను చెన్నే కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌కు అంద జేశారు. ఈ పరికరాలను రామ్మూర్తి తల్లి ముత్యాలమ్మ చేతుల మీదుగా గురువారం సికేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్పీకి అందజేసారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం నైట్ విజన్ డ్రోన్లు 3, డే విజన్ డ్రోన్లు 7కలిపి మొత్తం10డ్రోన్లను వినియోగంలోకి తీసుకొచ్చామని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలు జరిగే ప్రాంతాల్లో దృశ్యాలు రికార్డు కావడం వల్ల నేరస్తులను త్వరగా గుర్తించడం సులభమవు తుందని ఎస్పీ వివరించారు. అడ్వాన్స్ సీసీ కెమెరాలలో సౌండ్ ఫీచర్ కూడా అందుబాటులో ఉండటం వల్ల మరింత సమగ్ర పర్యవేక్షణ సాధ్యమవుతుందని తెలిపారు.ధర్మవరం సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు, వ్యాపారులు, దుకాణదారులు తమ ఇళ్ల వద్ద, దుకాణాల వద్ద రోడ్డుపై ఫోకస్ అయ్యేలా సీసీ కెమెరాలుఏర్పాటుచేసుకోవాలనిసూచించారు. నేరాలనివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యతగా ఈ పరికరా లను అందజేసిన దాత రామ్మూర్తి శాస్త్రికి ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మను శాలువాతో సత్కరించారు. దాతల సహాయంతో సీసీ టీవీలు వితరణకు కృషిచేసిన సీఐ శ్రీధర్, సికె పల్లి ఎస్సై సత్యనారాయణ ల కు ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనగానపల్లి ఎస్ ఐ రిజ్వాన్, రామగిరి ఎస్ ఐ ప్రదీప్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్‌తో సురక్షిత ప్రయాణం...

### రూరల్ సీఐ వెంకటరమణ

**రాయదుర్గం ఏప్రిల్ 16 మనంన్యూస్ :** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియ మాలు పాటించాలని ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయాలని రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహ నం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం ప్రాణ రక్షణకు అత్యంత ముఖ్యమని సిఐ పేర్కొన్నారు. కావున సురక్షిత ప్రయాణం చాలా అవసరం, హెల్మెట్ ప్రమాద సమయంలో తలకు తీవ్రమైన గాయాలు తగలకుండా కాపాడి మరణ ప్రమాదం నుండి రక్షిస్తుంది. హెల్మెట్ ధరించడం మాత్రమే కాదు అందుకు ఉన్న క్లిప్పులు సరిగ్గా పెట్టుకోవడం వల్లనే ప్రమాద సమయం లో అది తలనుండి జారి పోకుండా రక్షణ కల్పిస్తుంది. ముఖ్యంగా ప్రయాణించు సమయంలో గాలి, దుమ్ము నుండి రక్షణ కలిగిస్తూ కళ్ళల్లోకి కీటకాలు రాకు ండా, వర్షం, సూర్యరశ్మి, ఎండలో ప్రయాణం చేయడం లో ఎంతో సౌకర్య వంతం గా ఓ రక్షణ కవచం లా పని చేస్తుంది. నిబంధనలు పాటించకుండా ప్రయాణించిన వారికి శాఖ పరమైన చర్యలు,వెయ్యి రూపాయలు జరిమానా తో పాటు 3 నెలలు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. అలాగే బైక్ లో వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలీ లేనిపక్షంలో వెయ్యి రూపాయలుఆ వ్యక్తి కి కూడా జరిమానా విధిస్థామని అయన హెచ్చరించారు.

# గంజాయి నియంత్రణలపై ప్రత్యేక దృష్టి సారించండి

నూతనంగా అమలు చేస్తున్న స్త్రీరక్ష పోర్టల్, శక్తి యాప్ లపై వారికి అవగా హన చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పెంచాలని,తద్వారా నేరాల నియం త్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలు సులువవుతాయని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.ప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మెలిగినప్పుడే పోలీసులు పట్ల ప్రజల్లో సదాభిప్రాయం ఏర్పడి విశ్వాసం పెరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని, ఎన్ఫోర్స్మెంట్ పెంచాలన్నారు.మైనర్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించని వాహన చోదకులకు చట్టపరంగా చర్యలు తీసు కోవాలన్నారు.. ఇతర ప్రభుత్వ విభాగాలతో కలసి బ్లాక్ స్పాట్స్ సందర్శించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు.రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.మట్కా, పేకాట, గంజాయి, ఇసుక అక్రమ రవాణా, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయాలన్నారు.ఫ్యాక్షన్ ప్రభావిత,సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్. పి.జగదీష్ ఆదేశించారు.జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండీ ఇచ్చేఆదేశాలుతప్పనిసరిగా పాటిం చాలన్నారు..ఆయా పోలీసు అధికా రులు గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేయాలన్నారు. ఫాస్ట్ ట్రాక్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు. నిందితులను సత్వరమే అరెస్ట్ చేయడం, దర్యాప్తు సకాలంలో నాణ్యతగా పూర్తీ చేయడం, పెండింగు లో ఉన్న కేసులను తగ్గించడం, మహిళా సమస్యల పరిష్కారానికి కృషిచేయడంవంటివి చేయాల న్నారు.విధులలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి వారికి ప్రశంసా పత్రాలను అందజేసారు. సమావేశంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, ట్రైనీ ఐపిఎస్అధికారి అశ్విన్,డీఎస్పీలువి.శ్రీనివాసరావు,రవిబాబు, ఏ.శ్రీనివాస్, టి.శ్రీనివాస్, మహబూబ్ బాషా,జిల్లా లోని సి.ఐలు, ఆర్ఐ లు, ఎస్సైలు, ఏఎస్సైలు, తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## యావత్ మహిళా లోకం గర్వించే రోజు ఇది

తర్వాతసాయంత్రం మంత్రిపెమ్మసానినివాసంలో జరిగిన అల్పాహార విందులో పాల్గొన్నారు. ఆ తర్వాత కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు నివాసానికి వెళ్లారు. అక్కడ ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి ఆత్మీయ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా బిల్లు ప్రవేశపెట్టడం తమ కళ్లారా చేసే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ చారి త్రకఘట్టానికి మేముకూడాసాక్షులు అవుతుండడం గర్వంగా ఉందన్నారు. ఈ అవకాశంకల్పించినందుకు ముఖ్యమంత్రిచంద్రబాబుకు ప్రత్యేకంగా ఆమె కృతజ్ఞతలుతెలిపారు.మహిళలుఇప్పటికేఅన్ని రంగాల్లోనూ రాణిస్తున్నా రని.. అయితే రాజకీయాల్లో ఇంకా వారికి సముచితమైన స్థానం దక్కడం లేదు. జనాభా ప్రకారం మహిళలకు కూడా చట్టసభల్లో ప్రాధాన్యం ఉండాల న్నారు. ఏపీలో మహిళలను ప్రోత్సహించే విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలను అమలు చేస్తున్నారన్నారు. అసెంబ్లీలో కూడా మిగిలిన పార్టీల కంటే ఎక్కువస్థానాలుముఖ్యమంత్రిచంద్రబాబు కేటాయిస్తున్నారన్నారు. ఇప్పు డు33 శాతంఅన్నదిచట్టంగామారితే..మహిళాలోకం సంతోషిస్తుంద న్నారు. రాజకీ యంగా వారికి మరిన్ని అవకాశాలు ఇచ్చినట్టు అవుతుంద న్నారు. ప్రస్తుతం పార్లమెంట్‌లో ఈబిల్లు పాస్ కావాలని ఆమె ఆకాంక్షించారు. మిగిలిన పార్టీలు దీనినిరాజకీయంగాచూడకుండామద్దతివ్వాలనిఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు.

## తడి, పొడి చెత్త శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన వైద్యులు శ్రీలక్ష్మి




**బొమ్మనహాల్ ఏప్రిల్ 16 మనంన్యూస్ :** మండలంలోని ఉశీతకల్ గ్రామం లో తడిపొడి చెత్త నుండి సంపద సేవా కేంద్రంలో పంచాయితీ కార్యదర్శులకు , పరిస్థితి కార్మికులకు జరిగే శిక్షణా కార్యక్రమం ను గురువారం వైద్యశిబిరం నీ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం స్థానిక మండల వైద్యాధికారి చల్లా శ్రీలక్ష్మి సందర్శించి తగు సూచనలు సలహాలు సూచించారు. ఈ సందర్భంగా ఆమె వడదెబ్బ తగలకుండా తీసుకోవలసినజాగ్రతలనువివరించారు. ఈ కార్యక్ర మం లో కమ్యూనిటీ హెల్త్ అధికారి యన్.ఈశ్వరయ్య , ఎం ఎల్ హెచ్‌పి అఖిల, ఏఎన్ఎం షర్మస్ బీ ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందికుంటకు కృతజ్ఞతలు తెలిపిన పర్వీన్ భాను

**కదిరి, ఏప్రిల్ 16 మనంన్యూస్:** కదిరి ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌ని మర్యాద పూర్వకంగా మర్యాద పూర్వకంగా కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా ఎన్నికకు సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే కి దృశ్యాలువలతో సన్మానించి కృతజ్ఞతను పర్వీన్ బాన తెలిపారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్నికైన పర్వీన్ భానుకి శుభాకాంక్షలును తెలిపారు.



# ప్రజా నాయకుడు నార్పల సత్యనారాయణరెడ్డి



### ఘనంగా నార్పల సత్యనారాయణ రెడ్డి జన్మదినం

**నార్పల ఏప్రిల్ 16 మనంన్యూస్ :** వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి జన్మదినోత్సవాన్ని వైసిపి శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఎన్ ఎస్ ఆర్ జన్మదినోత్సవం సందర్భంగా భారీ కేకును కట్ చేసి జరుపుకున్నారు. ప్రజా సంక్షేమ, అభివృద్ధి ప్రదాత నార్పల సత్యనారాయణ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ వైద్యశాలలో బ్రెడ్లు స్వీట్లు రోగులకు, గర్భవతులకు పంపిణీ చేశారు. నిత్యం ప్రజా సంక్షేమాన్ని, మండల అభివృద్ధిని ఆకాంక్షించే ప్రజానాయకుడు నార్పల సత్యనారాయణ రెడ్డి అని వారు శ్లాఘించారు. కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న గ్రామస్థాయి వైసీపీ నాయకులం దరూ ఎన్ఎస్ఆర్ స్వగృహం నందు పుష్పగుచ్ఛా లను, స్వీట్స్ ను నార్పల సత్యనారాయణ రెడ్డిని తినిపించి





ఆశీర్వాదం అందించారు. ఎంపీపీ నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు వేదాంతం నాగరత్నమ్మ, పుట్లూరు మండల కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి, తుంపెర పక్కిరెడ్డి, ముచ్చుకుంటపల్లి వెంకటనారాయణ రెడ్డి, దుగు మరి నారాయణరెడ్డి, కురుగానిపల్లి గోపాల్ రెడ్డి, సిద్ధ రాచర్ల తాజా మాజీ సర్పంచ్ సాకే రామాంజనేయులు, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## మైలు రాయిని అదిగామించిన ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారి నీలకంఠాపురం డాక్టర్ శాంతా జయరాం కంటి అస్పత్రి




### - అస్పత్రి యాజమాన్యండాక్టర్స్ సిబ్బందిని అభినందించిన మాజీ మంత్రి రఘువీరారెడ్డి

**మడకశిర,ఏప్రిల్ 16,మనంన్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారి నీలకంఠాపురం డాక్టర్ శాంతా జయరాం కంటి అస్పత్రిని ప్రారంభించిన అనతి కాలంలోనే అరుదైన మైలురాయిని అధిగమించడం విశేషం.గత ఏడాది 2025 నవంబర్ 3న నీలకంఠాపురంలో ప్రారంభమైన కంటి అస్పత్రి అతి తక్కువ కాలంలోనే 500 పైగా క్యాటరాక్ట్ (కంటి పొరలు) శస్త్రచికిత్సలను అత్యంత విజయవంతంగా పూర్తి చేసి సరికొత్త రికార్డు సృష్టించింది.మడకశిర నియోజకవర్గంతో పాటు సరిహద్దున ఉన్న కర్ణాటక ప్రాంత నిరుపేదలకు ఈ ఆసుపత్రి ఒక వరప్రదాయినిగా మారిందని చెప్పవచ్చు. గతంలో మెరుగైన కంటి వైద్యం కోసం బెంగళూరు, హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. కానీ, "మన ఆరోగ్యం - మన నీలకంఠాపురం" అనే లక్ష్యంతో స్వాతంత్ర్య సమర యోధులు,మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ ఎన్.శ్రీరామరెడ్డి కుటుంబ సభ్యుల ప్రత్యేక కృషితో నీలకంఠా పురంలో ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారి సౌజన్యంతో అత్యాధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యులతో ఇక్కడే కంటి వైద్య చికిత్సలు అందుతుం డటంతో స్థానికులు తమ హర్షం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా అస్పత్రి వైద్యులు, సిబ్బందికి మాజీ మంత్రి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు, నీలకంఠాపురం దేవస్థానములు కమిటి చైర్మన్ డాక్టర్ రఘువీరా రెడ్డి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేసారు. విజయవంతమైన ప్రస్థానాన్ని పురస్కరించుకునిమాజీ మంత్రి ఎన్. రఘువీరారెడ్డి ఆసుపత్రియాజమాన్యాన్ని వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. నిరుపేదల సేవలో అహర్నిశలు శ్రమిస్తున్న వైద్యులు, సిబ్బంది అంకితభావం వల్లే ఈ రికార్డు సాధ్యమైందని ఆయన వారి సేవలను కొనియాడారు. భవిష్యత్తులో ఈ సంస్థ ద్వారా మరెన్నో సేవా కార్యక్రమాలు అందిస్తామని ఈ సందర్భంగా అయన తన ఆశాభావం వ్యక్తం చేశారు.ఏది ఏమైనను కరువు కాటకాలకు నిలయమైన,మారుమూల ప్రాంతం, కర్ణాటక సరిహద్దు ప్రాంతం మడకశిర నియోజక వర్గ యావన్మశీది ప్రజానికానికి తమవంతు బాధ్యతగా కీర్తిశేషులు ఎన్.శ్రీరామరెడ్డి కుటుంబ సభ్యులు అందిస్తున్న తోడ్పాటు,కృషి, పట్టుదల, ముఖ్యంగా రఘువీరారెడ్డి ఈ ప్రాంతప్రజలకు అంకితభావంతో చేస్తున్న సేవలు పట్ల అన్ని వర్గాల ప్రజలు తమ హర్షం వ్యక్తం చేసారు.



## పౌష్టికాహారంతోనే శారీరక ఎదుగుదల



### - ఐసీడీఎస్ సూపర్వైజర్ లీలావతి

**రాప్తాడు,ఏప్రిల్ 16 మనంన్యూస్ :** చిన్నారులకు పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలని, అప్పుడే వారి శారీరక ఎదుగుదలతో పాటు మానసిక ఎదుగుదల సాధ్యపడుతుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ లీలావతి పేర్కొన్నారు. మండలంలోని ఎం. బండమీద పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామంలో చిన్నారులు, గర్భిణిలు, బాలింతలు, మహిళలతో ఫ్లకార్డులు చేతపట్టి ప్రదర్శనతో ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ లీలావతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పౌష్టికాహారం ఉచితంగా లభిస్తుందని, గర్భిణులతోపాటు బాలింతలు, చిన్నారులకు ఉచితంగాఅందజేసేఆహారాన్నిసద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెండు సంవత్సరాల్లోపు పిల్లల్లో మెదడు అభివృద్ధి చెందుతుందని కాబట్టి తల్లిదండ్రులు పిల్లలతో తమ సమయం కేటా యించాలని, టీవీ, సెల్ ఫోన్, ట్యాబ్, లాప్టాప్ మొదలైనవి ఓమెదడు అభివృద్ధిని దెబ్బతీస్తాయన్నారు. పిల్లలకు ఇంట్లో తయారుచేసిన తిను బండారాలని పెట్టాల న్నారు. చిప్స్ ప్యాకెట్స్ తినకుండా చూడాల న్నారు. షుగర్, స్టాల్, ఆయిల్ వాడకం తగ్గిం చాలని సూచించారు. జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందన్నారు. పిల్లలకు తల్లిపాలు పట్టించడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం గర్భిణీలకు అందిస్తున్న మాత్రలు, వాటి ప్రయోజనాలను వివరించారు. వైద్యుల సూచనల మేరకు వాటిని క్రమం తప్పకుండా వాడాలన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 23వ తేదీ వరకు జరుగుతుందని తెలి పారు. అనంతరం పౌష్టికాహారం తయారు చేసే విధానంపై. తల్లులకు అవగాహన కల్పిం చారూ. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మి, వీణ, కృష్ణవేణి, హెల్పర్స్, గర్భిణీలు, బాలింతలు, మహిళలో తదితరులు పాల్గొన్నారు.

## కాన్పులు ఆసుపత్రిలోనే జరగాలి

**బొమ్మనహాల్ ఏప్రిల్ 16 మనం న్యూస్ :** మండంలోని ఉద్దేహాల్ గ్రామంలో మొదటి అంగన్వాడీ సెంటర్ నందు 8 వ పోషణ పక్వాడ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగ వారు మాట్లాడుతూ పోషక విలువలుఉన్నటువంటి ఆహారం ను తీసుకోవాలని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రి నందు కాన్పులు జరిగేలా చూడాలని అన్నారు.కావున మొలకలు ఎత్తిన విత్తనాలు వేరుశెనగ విత్తనాలు బెల్లం మరియు కోడిగుడ్డు ఆకుకూరలు పండ్లు వంటివి తినాలని అలాగే వాక్సిన్ సకాలంలో వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ శాంతకుమారి ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్ అంగన్వాడీ కార్యకర్తలు కృష్ణవేణి లక్ష్మిదేవి నాగవేణి ఆశ కార్యకర్తలు లక్ష్మి హరిత లక్ష్మి మరియు గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.




## తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించండి

### జిల్లా పంచాయితీ అధికారి (ఇన్చార్జి సీఈవో) నాగరాజు నాయుడు



**అనంతపురం ఏప్రిల్ 16 మనంన్యూస్ :** జిల్లా పంచాయతీ అధికారి (ఇన్చార్జి సీఈవో) నాగరాజు నాయుడు ఉప్పర పల్లి గ్రామ పంచాయతీలో ప్రతి రోజూ జరుగుతున్న ఇంటి ఇంటి చెత్త సేకరణ ప్రతి రోజు ఇంటి దగ్గరే తడి చెత్త పొడిచెత్త వేరుచేసి హరితరాయబారులకుఇంటి దగ్గరికి వచ్చినప్పుడు వేరు చేసిన తడి చెత్త పొడి చెత్తను ప్రజలు ఇవ్వాలని తెలియజేయడమైనది. ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ పైన ప్రజలకు అవగాహనా కల్పించడమైనది. అదే విధంగాకూడా వర్మీతయారు చేయాలని క్లాప్ మిత్రలకు సూచనలు ఇవ్వడమైనది. కార్యక్రమంలో ఉపమండలఅభివృద్ధి అధికారి వెంకట్ నాయుడు, పంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్, పంచాయతీ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్ శివ, గ్రామ ప్రజలు శ్రీనివాస్ రెడ్డి, రాము, కొండన్న, గోవింద్ పాల్గొన్నారు.

## అమరాపురంలో గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం



### - ఎంపీడీఓ రామారావు

**అమరాపురం,ఏప్రిల్ 16, మనంన్యూస్:** అమరాపురం మండలంలోని 11గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని ఎంపీడీఓ డి.రామారావు తెలిపారు.గురువారం తన కార్యాలయంలో విలేకరులతో అయనమాట్లాడుతూ ప్రస్తుతం సర్పంచుల కాల పరిమితి ముగియడంతో ప్రభుత్వం పంచా యతీలకు ప్రత్యేక అధి కారులను నియమించడం జరిగిం దన్నారు. హేమావతి,హలుకురు రెండు పంచా యతీలకు తహసీల్దార్ లక్ష్మీనరసింహం. అగ్రహారం, ఆలదపల్లి, కె.శివరం పంచాయతీలకు ఎంపీడీఓ రామారావు, తమ్మడేపల్లి, అమరాపురం, బసవనపల్లి,పంచా యతీలకు డెప్యూటీ ఎంపీడీఓ ఎం.లక్ష్మీనరసింహ ప్రసాద్, నిద్రగట్ట, మద్దనకుంట గ్రామ పంచాయతీలకు మండల వ్యవసాయశాఖ అధికారి మంజునాథ్,వలస పంచాయతికి ఎంఇఓ 2 డి.వెంకటరమణ నాయక్ లను నియమించినట్లు ఎంపీడీఓ రామారావు వివరించారు.

## రీసర్వేతో భూసమస్యల పరిష్కారం

### - తహసిల్దార్ పి.విజయకుమారి

**రాప్తాడు,ఏప్రిల్ 16, మనంన్యూస్:** గ్రామాల్లో ఎప్పటి నుంచో అపరిష్కృతంగా మిగిలిపోయిన భూముల సమస్యలను సులువుగా పరిష్కరించేలా రీ సర్వేలు ఎంతో దోహదపడతాయని రాప్తాడు తాసిల్దార్ పి.విజయకుమారి అన్నారు.గురువారంఆమెమండలకేంద్రంరాప్తాడు, రామేనేపల్లి, ప్రసన్నాయ పల్లి, అయ్యవారిపల్లి గ్రామాల్లో 5వ విడత రీ సర్వేపై రచ్చబండ (డ్రామా కట్ట)పై నిర్వహించిన అవగాహన ర్యాలీ, సమావేశం లో ఆమే మాట్లాడారు. గ్రామానికి చెందిన రైతులు, భూ యజమానులు సర్వేను సద్విని యోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో జరిగే సర్వేలో రైతులు తమ భూములకు చెందిన అన్ని రరాల పత్రాలను వెంట తెచ్చుకొని పేరు నమోదయ్యేలా చూసుకోవాలని చెప్పారు. హెచ్చు, తగ్గుల విషయంలోనూ భూయజమానులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కొలతల తేడాలు ఉంటే ఇద్దరి సమక్షంలో సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ప్రతి రైతు పొలానికి భూ ఆధార్ (ఎల్ పి నెంబర్) ఇస్తామన్నారు. ఎవరికైనా రైతుల పొలాల్లో సమస్యలుంటే వారి పొలాలకు సంబంధించి జాయింట్ ఎల్ పి ఎం లను నమోదు చేస్తామన్నారు. జాయింట్ ఎల్పిఎంలను నమోదు చేసిన తర్వాత ఆ జాయింట్ ఎల్పీఎంలో ఉన్న రైతులు కలిసి వస్తే జాయింట్ ఎల్ పి ఎం లను తొలగిస్తామన్నారు. 5వ విడతరిసర్వేకార్యక్రమాన్ని రైతులందరూసద్వినియోగంచేసుకోవాలని తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ, మండల సర్వేర్ రామాంజనేయులు, గ్రామ సచివాలయ సర్వేర్లు రామకృష్ణ, యదు కృష్ణ,వీఆర్వోలు,వీఆర్ఏలు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ప్రేమ వెల్లువలా... మంత్రి సేవలకు పాలాభిషేకంతో అభినందనలు



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 16 మనం న్యూస్ :** ధర్మవరం, ఏప్రిల్ 16: ధర్మవరం నియోజకవర్గంలో ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను సమగ్రంగా అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ చేపట్టిన చర్యలు స్పష్టమైన ఫలితాలను ఇవ్వడం జరిగిందని మంత్రి కార్యాలయం వెల్లడించింది. ముఖ్యంగా కంటి ఆరోగ్య రంగంలో అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు ప్రజల్లో విశేష స్పందన రాబడిందని మంత్రి కార్యాలయం పేర్కొంది. మంత్రి గారి ప్రత్యేక చొరవతో సంస్కృతి సేవా సమితి సహకారంతో, అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ద్వారా ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో గత పది రోజులుగా నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలు, శస్త్రచికిత్సలు విజయవంతంగా కొనసాగినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. గ్రామీణ ప్రాంతాలకు నిపుణుల వైద్యం చేరువ కావడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ శిబిరానికి హాజరవడం జరిగిందని కార్యాలయం వివరించింది. గత పది రోజులుగా నిర్వహించిన కంటి పరీక్షల్లో మొత్తం 1000 మంది రోగులకు స్క్రీనింగ్ నిర్వహించగా, అందులో 396 మందిని కంటిశుక్లం (క్యాటరాక్ట్) శస్త్రచికిత్సలకు ఎంపికైనట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది. అదనంగా 290 మందిని మెరుగైన వైద్యం కోసం చెన్నై శంకర నేత్రాలయ బేస్ హాస్పిటల్‌కు రిఫర్ చేసినట్లు మంత్రి కార్యాలయం వెల్లడించింది. అదేవిధంగా, ఆరు రోజుల పాటు నిరంతరంగా నిర్వహించిన కంటిశుక్లం శస్త్రచికిత్సల్లో మొత్తం 396 మందికి విజయవంతంగా ఆపరేషన్లు నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపిన విషయాన్ని మంత్రి కార్యాలయం స్పష్టం చేసింది. శస్త్రచికిత్సల అనంతరం రోగులు వేగంగా కోలుకుంటూ తమ సాధారణ జీవనశైలికి తిరిగి చేరుకుంటున్నారని కార్యాలయం వివరించింది. ఈ కార్యక్రమం ప్రభావం కేవలం గణాంకాలకే పరిమితం కాలేదని, ప్రతి సంఖ్య వెనుక ఒక జీవితం, ఒక కుటుంబం, ఒక కొత్త ఆశ ఉందని మంత్రికార్యాలయంభావోద్వేగంగా తెలియజేసింది. ఈ సేవా కార్యక్రమం ద్వారా మళ్లీ ప్రపంచాన్ని చూడగలిగిన ఆనందంతో పలువురు లబ్ధిదారులు మంత్రి గారిపై అపారమైన అభిమానంతో పాలాభిషేకం చేయడం జరిగింది. కంటి వెలుగు అంటే జీవన వెలుగు అనే భావనను ఆచరణలో చూపిస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి సేవా భావానికి ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారని కార్యాలయం వెల్లడించింది. ఇదిలా ఉండగా, గత పది రోజులుగా అంకితభావంతో సేవలందిస్తున్న శంకర నేత్రాలయ వైద్య సిబ్బందిని మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించింది. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇటువంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించాలనే దిశగా మంత్రి సత్యకుమార్ యాదవ్‌కృషి కొన సాగుతుందనిమంత్రి కార్యాలయం స్పష్టం చేసింది. ఈ

- అంకితభావంతో సేవలందించిన శంకర నేత్రాలయ వైద్యులకు ఘన సన్మానం
- మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో విశేష ఫలితాలు
- పాలాభిషేకంతో కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు
- వెయ్యిమందికి స్క్రీనింగ్.. వందల మందికి చూపు
- వెయ్యిమందికి పరీక్షలు... 396 మందికి శస్త్రచికిత్సలు
- విజయవంతమైన 396 కంటి ఆపరేషన్లు

కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎం.ఈ.ఎస్.యు భాను ప్రకాష్ రెడ్డి, శంకర నేత్రాలయ సర్జన్ సుజయ్ సర్కార్, సర్జన్ సాకిబ్ ఉమర్, వైద్య సిబ్బంది, ఎన్డీఏకూటమినాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్యను పరిష్కరించాలి

### కూడేరు మండలంలో పలు ప్రాజెక్టులు సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆనంద్



**అనంతపురం, ఏప్రిల్ 16 మనం న్యూస్ ప్రతినిధి :** ప్రస్తుత వేసవిలో జిల్లాలో తాగునీటి సమస్య అధికం కాకుండా వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం కూడేరు మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మండలంలోని కొర్రకోడు పరిధిలో పిఏబిఆర్ డ్యాం వద్ద సత్యసాయి తాగునీటి పథకం, అనంతపురం నగర పాలక సంస్థకు సంబంధించిన తాగునీటి పథకాలు,ఎన్.ఎస్.ఆర్డి.డబ్ల్యు.పి. యూనిట్లు, హెడ్ వర్క్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పిఏబిఆర్ డ్యాంలో ఎంత నీరు ఉంది, వేసవిలో త్రాగునీటికి ఎంతనీరు అవసరం,తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత వేసవిలో త్రాగునీటి సమస్య తీవ్రతరం కాకుండా చూడాలన్నారు. తాగునీటి పథకాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భాగంగా అక్కడి వర్కర్లతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత సిఈఓతో మాట్లాడు తున్నా మన్నారు .రెండు మూడు నెలలకు సంబంధించి పేమెంట్ ఇచ్చే ఏర్పాట్లు చేయిస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం మరుట్ల గ్రామంలో రీసర్వే పనులు, అసైన్ మెంట్ కు సంబంధించిన అర్జీల వివరాలను ఆరా తీసి, డ్రిప్ ఇరిగేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. రీసర్వే యాక్టివిటీలను జాగ్రత్తగా చేపట్టాలని, అసైన్ మెంట్ అర్జీలను తనిఖీ చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తదనంతరం సుజాలాన్ యూనిట్ ను పరిశీలించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, హెచ్ఎల్సి ఎస్ఈ సుధాకర్ రేవు, నగర పాలక సంస్థ ఎస్ఈ రాజశేఖర్, కూడేరు తహసీల్దార్ ఉదయ భాస్కర్, పబ్లిక్ హెల్త్, ఆర్డబ్ల్యుఎస్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను నిరోధించడం అందరి బాధ్యత

**రాప్తాడు,ఏప్రిల్16, మనం న్యూస్:** బాల్య వివాహాలు జరగకుండా నిరోధించడం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని అనంతపురం, అనంతపురం రూరల్ డిఎస్పిలు మహబూబ్ బాషా, శ్రీనివాసులు పులుపునిచ్చారు. గురువారం రాప్తాడు పంచాయతీలోని ముస్లిం మైనార్టీ కాలనీలో అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు మహిళలు మరియు బాల బాలికల భద్రత, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మాయికి 18,అబ్బాయికి 21సంవత్సరాలుపూర్తయిన తర్వాతే వివాహం చేయాలన్నారు. నిర్ణీత వయస్సులోపు వివాహం చేస్తే అది బాల్య వివాహం కిందకి




వస్తుందన్నారు. బాల్య వివాహాల కారణంగా చట్టపరంగా అనేక ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు అమ్మాయిలకు శారీరకంగా, మానసికంగా తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. బాల్య వివాహ నిర్మూలన అనేది ప్రతి డిపార్టుమెంటు వారు డివిజనల్ స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ప్రజలకు అవగాహన కల్పించి బాల్యవివాహాలు జరగకుండా చూడాలన్నారు. సీఐ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో తమ పిల్లల గురించి తల్లిదండ్రులు ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలన్నారు. పిల్లల నడవడిక గురించి తెలుసుకుంటూ అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా వల్ల జరిగే అనర్థాల గురించి తల్లిదండ్రులు పిల్లలకు వివరించి వాటికి దూరంగా ఉండేలా చూడాల న్నారు. పిల్లలు చెడు వ్యసనాలు వైపు వెళ్లకుండా తల్లిదం డ్రులు జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. చివరగా టీనేజ్ ప్రెగ్నెన్సీ నిర్మూలనకు తీసుకోవాల్సిన కార్యా చరణ. మిషన్ వాత్సల్య అందిస్తున్న సేవలు గురించి, పిల్లలకు ఉన్న చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు లీలావతి, శ్రీ వాణి, ఏపీఎం సునీత, మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి గుడిబండ ఎంజెపి జూనియర్ కళాశాల విద్యార్థినులు

### హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక



**గుడిబండ ఏప్రిల్ 16 మనంన్యూస్ :** గుడిబండ మహాత్మ జ్యోతిరావు పూలే జూనియర్ కళాశాల రెండవ సంవత్సరం చదువుతున్నటువంటి విద్యార్థినులు ఆంధ్రప్రదేశ్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హిందూపురంలో జరిగిన డిస్ట్రిక్ట్ లెవెల్ హ్యాండ్ బాల్ పోటీలలో విజేతలుగా నిలిచి, 18న మరియు 19 ఏప్రిల్ 2026న నెల్లూరులో జరగబోయే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు గుడిబండ ఎం జి పి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ మంజుల, కాలేజీ పిడి రాధమ్మలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సువర్ణ ,స్వేత, బిందు, ధరణి ,స్వాతి, పరిమళ, నక్షత్ర నిహారిక, నందినీలనుఅభినందించారు.అటు చదువులోనూ ఇటు క్రీడల్లోనూ ముందంజ ఉన్నందుకువారు హర్షం వ్యక్తంచేశారు.రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా తమ సత్తా చాటి మననియోజకవర్గానికి మంచిపేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మడకశిర ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో 38 మిని అంగన్వాడీ పోస్టులకు 69 మంది దరఖాస్తులు

### – సీడీపీఓ నాగమల్లేశ్వరి



**మడకశిర,ఏప్రిల్ 16,మనంన్యూస్:** మడకశిర ఐసీడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని 38 మిని అంగన్వాడీ పోస్టులకు గాను 69 మంది దరఖాస్తులు చేసుకున్నారని సీడీపీఓ నాగమల్లేశ్వరి తెలిపారు.మడకశిర పట్టణంలోని తన కార్యాలయంలో గురువారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ మడకశిర ఐసిడిఎస్ప్రాజెక్టు పరిధిలోని అగళి,రొళ్ల, మడకశిర మండలాల్లో ఇప్పటివరకు కాళీలుగా ఉన్న అంగన్వాడీ సహాయకురాలు పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఇటీవలే నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెల్సిందేనన్నారు. ఈ నేపథ్యంలో అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ ఏప్రిల్ 16 న గురువారం సాయంత్రం 5గంటలకు ముగియాడంతో మొత్తం 69 దరఖాస్తులు వచ్చాయని ఆమె తెలిపారు. త్వరలోనే ఇంటర్వ్యూలు ద్వారా కాళీగా ఉన్న మిని అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఇంటర్వ్యూ తేదిని దినపత్రికలలో ముందుగానే ప్రకటనద్వారా తెలియజేయడం జరుగుతుందని సీడీపీఓ నాగమల్లేశ్వరి తెలిపారు.

# ఇంటర్‌లో 'భాష్యం' పూర్వ విద్యార్థుల విజయకేతనం

**అనంతపురం ఏప్రిల్ 16 మనంన్యూస్ :** అనంతపురం నగరంలో హౌసింగ్ బోర్డ్ నందు గల భాష్యం విద్యా సంస్థల పూర్వ విద్యార్థులు నిన్న విడుదలైన ఇంటర్మీడియట్ మొదటి ద్వితీయ సంవత్సర ఫలితాలలో విజయకేతనం ఎగురవేశారు. మనస్వి 984/1000, దానియా ఫిర్దౌస్ 984/1000, దిలేహ975/1000, సఫియా భాను 958/1000, లాస్యలతిక 958/1000 ద్వితీయ సంవత్సరంలో సాధించారు. సఫియా సుల్తానా 465/470, అమన్ షేక్ 449/470, శ్రీనిధి 439/455, వరుణ్ 435/455, చైత్ర 434/455 మార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్లో తమ పిల్లలు ఈ మార్కులు సాధించడానికి భాష్యం స్కూల్లో పదవ తరగతి లోపు నేర్చుకున్న విద్య మరియు క్రమశిక్షణ దీనికి కారణమని అని అన్నారు. భాష్యం స్కూల్ కు ఎప్పటికీ తమ సహాయ సహకారాలు అందిస్తామని కొనియాడారు. పూర్వ విద్యార్థులను మరియు విద్యార్థి తల్లిదండ్రులను అనంతపురం జిల్లా జెడ్ ఈవో, ప్రిన్సిపల్ బాలకృష్ణ మరియు సిబ్బంది పుష్పగుచ్చం ఇచ్చి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# సెల్ఫ్ ఎన్యుమరేషన్ ద్వారా సెన్సస్ వివరాలు నమోదు చేసుకున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 16 మనం న్యూస్ ప్రతినిధి :** భారతదేశ జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా గురువారం నుండి ఈ నెల 30వ తేదీ వరకు ప్రభుత్వం సూచించిన సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమంలో ప్రజలు స్వయంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చాలా సులభంగా చేసు కోవచ్చని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి.ప్రభాకర్ రెడ్డిలు పేర్కొన్నారు.గురువారం వారు నగరంలోని తమ తమ కార్యాలయాల్లో వెబ్సైట్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకుని తమ పేరుతో సహా సంబంధిత అంశాలను పొందుపరిచి అందరికీ స్ఫూర్తినిచ్చారు. అలాగే గుం తకల్లులో రాష్ట్ర యాదవ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్



డైరెక్టర్ జి.ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, గుంతకల్లు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కె.రంగప్రతాప్, కంబదూరు మండల జడ్పిటిసి మెంబర్ తదితరులు వారి కార్యాలయాల్లో వెబ్సైట్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకుని తమ పేరుతో సహా సంబంధిత అంశాలను పొందుపరచడం జరిగింది. సెన్సస్ 2027లో భాగంగా ప్రభుత్వం సూచి ంచిన సెల్ఫ్ ఎన్యుమరేషన్ (స్వీయ గణన) కార్యక్రమం ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు జరుగుతుండగా, మొట్టమొదటి సారిగా సెన్సస్ 2027 కార్యక్రమంలో డిజిటల్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగింది. సెల్ఫ్ ఎన్యుమరేషన్ అతి సులభంగా వెబ్సైట్ లో పౌరులందరూ నమోదు చేసుకోవచ్చు.నేడు ప్రజాప్రతినిధులు సెల్ఫ్ ఎన్యుమరేషన్ అతి సులభంగా చేసుకుని అందరికీ స్ఫూర్తిని కలిగించారు.

# సమాచార హక్కు చట్టాలను సద్వినియోగం చేసుకోండి

సికె పల్లి సబ్ రిజిస్టర్ శ్రీరామ్ నాయక్



**చెన్నేకొత్తపల్లి ఏప్రిల్ 16 మనంన్యూస్ :** మండల కేంద్రం నందు ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయములో సబ్ రిజిస్టర్ శ్రీరామ్ నాయక్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సబ్ రిజిస్టర్ శ్రీరామ్ నాయక్ మాట్లాడుతూ... ప్రభుత్వ కార్యాలయాలలో సామాన్య ప్రజలు సమాచారం పొందే హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజలు భూములను కొనుటకు, అమ్మి రిజిస్ట్రేషన్ వ్యవహారాలకు రాష్ట్ర ప్రభుత్వము స్లాట్ బుకింగ్ సౌకర్యానికి అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. ఈ సులభమైన పద్ధతిని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. భూముల రిజిస్ట్రేషన్ కొరకు డిజిటల్ లేవాదేవిలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది కాబట్టి దళారీల ను నమ్మొద్దని ఆయన తెలిపారు. ముఖ్యంగా భూములు కొనేవారు కానీ, అమ్మేవారు కానీ సబ్ రిజిస్టర్ కార్యాలయం సేవలను ఎప్పటికప్పుడు నేరుగా సబ్ రిజిస్టర్ తో సంప్రదించి సమాచారం తెలుసుకోవాలని ఆయన తెలిపారు.

# ఘనంగా అనుమనపల్లి,జంగమరపల్లి గ్రామాల్లో పోషణ పక్వాడ

- అంగన్వాడీ సూపర్ వైజర్ లీలావతి

**అగళి,ఏప్రిల్ 16,మనంన్యూస్:** అగళి మండలం లోని అనుమనపల్లి, జంగ మరపల్లి గ్రామాలలో గురువారం పోషణ పక్వాడ్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించినట్లు అంగన్వాడీ సూపర్ వైజర్ లీలావతి తెలిపారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ర్యాలీని ఘనంగా నిర్వహిం చారు.మడకశిర ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఇదేనెల 23వ తేదీ వరకు నిర్వ హించనున్న పోషణ పక్వాడ ప్రోగ్రాంలో భాగంగా అనుమనపల్లి, జంగమర పల్లి గ్రామాలలో అంగన్వాడీ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమంద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింద న్నారు.ఈ సందర్భంగా అంగ న్వాడీ సూపర్ వైజర్ లీలావతి మాట్లాడుతూ పోషణ పక్వాడ ముఖ్యంగా ఉద్దేశం చిన్నపిల్లలకు కుర్కురేలు, చాక్లెట్లు ఇలాంటి హాని కరమైన పదార్థాలు ఇవ్వకూడదని, ఇంటిలో వండిన పదార్థాలు మాత్రమే చిన్న పిల్లలకు పెట్టాలన్న ఉద్దేశంతోనే ఈ ప్రోగ్రాం చేయడం జరుగు తుందన్నారు.కావున అంగన్వాడీల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్య కర్తలు,సహాయక కార్యకర్తలు,స్థానిక పాఠశాల ఎచ్ఎంలు, ఉపాధ్యాయులు విద్యార్థులు, అంగన్వాడీ పిల్లలు,మహిళలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కోర్టు కానిస్టేబుల్ విధులు కీలకం...జిల్లా ఎస్పీ జగదీష్

- ప్రసాద్‌కు ఉత్తమ కోర్టు కానిస్టేబుల్ అవార్డు - హర్షం వ్యక్తం చేసిన తోటి సిబ్బంది



**కణేకల్ ఏప్రిల్ 16 మనంన్యూస్ :** శిక్షణలు శాతం పెరిగేందుకు కోర్టు కానిస్టేబుల్ విధులే కీలకమని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు. కోర్టు విధుల్లో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యత, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఇక వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ రాజ్ ఉత్తమ కోర్టు కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం నందు జిల్లా క్రైమ్ సమావేశం లో కనేకల్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న కోర్టు కానిస్టేబుల్ ప్రసాద్ రాజ్ రాయదుర్గం జె ఎఫ్ సి ఎం కోర్టులో మార్చి 14న జరిగిన లోక్ అదాలత్ కేసులలో,కళ్యాణ్ దుర్గం డిఎస్పి ఆదేశాల మేరకు , రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ పర్యవేక్షణలో మండల సబ్ ఇన్స్పెక్టర్ నాగ మధు ఆధ్వర్యంలో 34 క్రిమినల్ కేసుల్లో 92 కేసులు సెటిల్ చేసిన నేపథ్యంలో జిల్లాలో ఉత్తమ ప్రతిభను కనబరిచినందుకు జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా ఉత్తమ కోర్టు కానిస్టేబుల్ అవార్డు అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, ఆయనను అభినందించారన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనంతలో పోలీసుల వార్షిక ఫైరింగ్ సాధన

- పాల్గొన్న జిల్లా ఎస్పీ పి.జగదీష్
- 4 వెపన్స్ ద్వారా ఫైరింగ్ సాధన చేసిన జిల్లా ఎస్పీ

**అనంతపురం ఏప్రిల్ 16 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం నగర శివార్లలో గురువారం పోలీసుల వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ ను జిల్లా ఎస్పీ పి.జగదీష్ నిర్వహించారు. ఈ వార్షిక ఫైరింగ్



ప్రాక్టీస్ లో ఏ.కె 47, ఇన్సాస్ ఎల్.ఎం.జి, గ్లాక్ పిస్టల్ ,ఎం.పి 5ల ద్వారా ఫైరింగ్ సాధన చేశారు. అనంతపురం మండలం ఇటుకలపల్లి సమీపంలో ఉన్న మస్సీల ఫైరింగ్ రేంజ్ లో పోలీసు అధికారులు, సిబ్బంది ఫైరింగ్ సాధనలో పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. జిల్లా ఎస్పీ జగదీష్ తో పాటు తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, ట్రైనీ ఐ.పి.ఎస్ అధికారి అశ్విన్, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషాల ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న డీఎస్పీలు, సి.ఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది ఫైరింగ్ సాధన చేశారు. ఫైరింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకు వలు నేర్చు



కోవాలని,శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలుచాలాకీలకమనిజిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు. అత్యవసర సమయాలలో ప్రజల మాన,ధన,ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని ఎస్పీ సూచించారు. అధికారులు, సిబ్బందికి ఫైరింగ్ గురించి ఆయన దిశా నిర్దేశం చేశారు.

# రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తోందా...నారా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందా?

- వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీహరి అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం
- మాజీ మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం ఏప్రిల్ 16 మనం న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తోందా నారా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అనంతపురం మాజీ మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు.తన కార్యాలయంలో ఆయన గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తోందన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి వైసీపీ కార్యకర్తలు సోషియల్ మీడియా లో చిన్న పోస్ట్ చేసినా కక్ష సాధింపుతో అక్రమ కేసులు నమోదు చేసి, అక్రమ అరెస్ట్ లుచేస్తూ వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. కూటమి నేతల వైఖరి చూస్తుంటే మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా మరో దేశంలో ఉన్నామా అన్న అనుమానాలు కలుగుతున్నాయన్నారు.రెండు రోజుల క్రితం ఎంతో ఘనంగా జరుపుకున్న రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో సీఎం చంద్రబాబు నాయుడు మొదలు కూటమి నేతలు కూడా పాల్గొని బిఆర్ అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని, రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలని మాట్లాడారన్నారు. మరుసటిరోజే రాజ్యాంగ



నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీహరిని అక్రమ అరెస్ట్ చేశారన్నారు. అరెస్ట్ సమయంలో ఏ కేసులో అరెస్ట్ చేశారో కూడా చెప్పలేదన్నారు.కూటమి నేతలు వైసీపీ నేతలపై కేవలం కక్ష సాధింపులతో టీడీపీ నేతల తప్పులు ఎత్తి చూపుతుంటే వైసీపీ నేతలపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. పోలీసులు న్యాయం వైపు ఉండాలి కానీ రాష్ట్రంలో కూటమి నేతలు చెప్పిన విధంగా మాత్రమే పని చేస్తున్నారని ఆయన విమర్శించారు. మాజీ ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పర్యటనలకు ప్రజలు రాకుండా అడ్డుకునే ప్రయత్నం పోలీసులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.వైసీపీ నేతలను కించపరిచేలా మాట్లాడిన ఏబిఎన్ ఛానల్ అధినేత రాధాకృష్ణ, మహిళతో అసభ్యకర రీతిలో వీడియో లతో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఫోర్జరీ సంతకాలతో పనులు దక్కించుకున్న దగ్గుపాటి ప్రసాద్ బంధువులకు చెందిన రుద్రా ఇన్ఫ్రా సంస్థ పై,తన ఛాంబర్ లో దాడి చేసిన టీడీపీ నేతలపై, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు పై దాడి,మహిళా నాయకురాలు మెహతాజ్ ఆటోలో ట్రాకింగ్ యంత్రాల ఏర్పాటు వంటి అనేక వాటిపై తాము ఫిర్యాదు చేసినా పోలీసులు కేసు కూడా నమోదు చేయలేద న్నారు. అయితే వైసీపీ నేతలపై చిన్న సంఘటనలకే కేసులు నమోదు చేస్తున్నారని ఆయన విమర్శించారు. అదే విధంగా నారా లోకేష్ నేతృత్వంలోని ఐ. టీ.డీ.పీ ఆధ్వర్యంలో టీడీపీ నేతలు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పై అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నారని వీటిపై ఎన్ని ఫిర్యాదులు చేసినా కేసులు నమోదు చేయడం లేదన్నారు పోలీస్ వ్యవస్థ ఏవిధంగా పని చేస్తోందో ప్రజలు గమనించాలన్నారు.అదే విధంగా ముఖ్యమంత్రిగా వైఎస్. జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేసి అన్ని వర్గాలకు మేలు చేశారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడం లేదన్నారు.వెంటనేవాటినిఅమలుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ కమల్ భూషణ్,వైసీపీ నాయకులు కుళ్ళాయి స్వామి, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఎస్.ఆర్' అద్భుత ఫలితాలు

**- విజేతలకు అభినందనలు - ప్రిన్సిపాల్లు ఎం. గంగాభవాని, కె.జగదీష్ బాబు**




**అనంతపురం ఏప్రిల్ 16 మనంన్యూస్** : ఇంటర్మీడియట్ మొదటి మరియు రెండవ సంవత్సరం ఫలితాలలో అనంతపురం ఎస్.ఆర్ జూనియర్ కాలేజీలు అద్భుతమైన ఫలితాలు సాధించాయని ప్రిన్సిపాల్లు ఎం .గంగాభవాని, కె.జగదీష్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫలితాలతో తాము చాలా గర్వపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. 466/470 కి 05 మంది, 465- 01 ఒక్కరు, 464-11 మంది, 663-05 మంది, 462-06 మంది, 461- నలుగురు, 460- 08 మంది. మొత్తంగా 460 పైన 40 మంది, 450 పైన 96 మంది విద్యార్థులు, అలాగే ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 980 పైన 31 మంది సాధించినట్లు ప్రిన్సిపాల్లు ఎం.గంగాభవాని, కె.జగదీష్ బాబు తెలిపారు. ఈ అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎస్.ఆర్ విద్యా సంస్థల చైర్మన్ ఏ.వరద రెడ్డి, డైరెక్టర్స్ ఏ.సంతోష్ రెడ్డి, ఏ.మధుకర్ రెడ్డి, సీఈవో సురేందర్ రెడ్డి, జీఎం రాజేంద్రప్రసాద్, అనంతపురం జోనల్ ఇంచార్జ్ ఎం.శివకుమార్, డీన్ కె.రాధాకృష్ణ, ఏజీఎం సి.జగన్మోహన్ రెడ్డి, విద్యార్థులను అభినందించారు.




# అనంతలో పెరుగుతున్న ఎండలు, అధికం అవుతున్న వడగాలులు, ఉక్కపోత



**అనంతపురం. ఏప్రిల్ 16**
**మనం న్యూస్ ప్రతినిధి:**

ప్రస్తుత వేసవిలో అనంతపురం జిల్లాలో రోజురోజుకూ ఉష్ణగ్రతలు పెరుగుతున్నాయి. ఉదయం 9 గంటలు దాటిందంటే ఎండలు కన్పిస్తున్నాయి. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ ఎండ తీవ్రత అధికమై వడగాలులు ముఖానికి తగులుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు వడగాలికి అల్లాడి పోతున్నారు.ఇళ్లలో ఉక్కపోత, బయటకు వెళ్తే ఎండలు, వడగాలులతో ప్రజలు వడదెబ్బకు గురవుతున్నారు. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతోంది. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా 215 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డు అయినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. నంద్యాల జిల్లా సంజామలలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటినట్లు చెప్పారు. అదేవిధంగా శుక్రవారం రాయలసీమ జిల్లాల్లో గరిష్టంగా 43-44.5 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 30 మండలాల్లో తీవ్ర వడగాలులు వీచే ప్రమాదం ఉందన్నారు. ఈ నెల 19 నుండి మే నెలాఖరు వరకూ రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో 45 నుండి 50 డిగ్రీలవరకూ ఉష్ణోగ్రతలు పెరిగే ప్రమాదముంది. కనుక ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచిస్తున్నారు. గురువారం గరిష్ఠంగా నంద్యాల జిల్లా సంజామలలో 45.1డిగ్రీలు నమోదైందని తెలిపారు. 215 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డు అయినట్లు ఆయన వెల్లడించారు. అనంతపురం జిల్లా తెరన్నపల్లి, శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బలో 43.5 సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయన్నారు.శుక్రవారం రాష్ట్రంలోని మన్యం, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు జిల్లాల్లోనే కాక,రాయలసీమ జిల్లాల్లో గరిష్ఠంగా 43-44.5సి మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైందుకు అవకాశం ఉందన్నారు. 30 మండలాల్లో తీవ్ర వడగాలులు, 55 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు.శ్రీకాకుళం జిల్లా బూర్జ, హిరమండలం, పాతపట్నం మండలాలు; విజయనగరం జిల్లా బాడంగి, బొబ్బిలి, బొండపల్లి, దత్తిరాజేరు, గుర్ల, మెంటాడ, మెరకముడిదాం, రామభద్రాపురం, సంతకవిటి, తెర్లాం, వంగర మండలాలు ; పార్వతీపురంమన్యం జిల్లా బలిజిపేట, గరుగుబిల్లి, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, కొమరాడ, కురుపాం, మక్కువ, పాచిపెంట, పాలకొండ, పార్వతీపురం, సాలూరు, సీతంపేట, సీతానగరం, వీరఘట్టం మండలాలు; అల్లూరి సీతారామరాజు జిల్లా లోని అనంతగిరి పోలవరం జిల్లాలోని చింతూరు మండలాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. అలాగే శ్రీకాకుళం జిల్లాలో ఒక మండలం, విజయనగరం జిల్లాలో 10 మండలాలు,మన్యం జిల్లాలో ఒక మండలం, పోలవరం జిల్లాలో 10, అనకాపల్లి 2, కాకినాడ 4, తూర్పుగోదావరి 10, ఏలూరు 4, ఎన్టీఆర్ 3, పల్నాడు 2, మార్కాపురం 3, నంద్యాల4, శ్రీసత్యసాయి జిల్లాలో ఒక మండలం,మొత్తం 55 మండలాల్లో వడగాలులు ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపారు. శనివారం 28 మండలాల్లో వడగాలులు అధికంగా వీచే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.గురువారం నంద్యాల జిల్లాలోని సంజామలలో 45. 1సి , కడప (జి) ఒంటిమిట్టలో 44.9సి , మార్కాపురం జిల్లాలోని అనుమలపల్లిలో 44.2సి ,శ్రీసత్యసాయి జిల్లాలోని ముదిగుబ్బలో 43.5సి , అనంతపురం జిల్లా తెరన్నపల్లి, తిరుపతి(జి) వరదయ్యపాలెంలో 43.4సి , కర్నూలు జిల్లాలోని బస్తిపాడు 43.2సి , అన్నమయ్య జిల్లా నూలివీడు, పల్నాడు జిల్లా గురజాలలో 42.1సి , నెల్లూరు జిల్లా కొమ్మిపాడులో 42శీసి డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు.కనుక ప్రజలు ఎండలో బయటకు వెళ్లేప్పుడు తలకు టోపీలు,చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా దూది పెట్టుకోవాలన్నారు. అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాదులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదని సూచించారు. నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు,మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని ఆయన సూచించారు.



# ప్రతిభకు సత్కారం



**డి. హీరేహాళ్ ఏప్రిల్ 16 మనంన్యూస్** : ఇంటర్మీడియట్ ఫలితాలలో జిల్లా స్థాయిలోమొదటిస్థానంగా నిలిచిన ఎం.భారతిని మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల్‌రావు సనోవర్‌భాష కేజీబీవీ పాఠశాలయందు భారతికి శాలువతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ఇలాంటి ఉత్తమ ఫలితాలు భవిష్యత్ లో ఎన్నో సాధించాలని, ఉన్నతమైన శిఖరాల అవరోధించాలని ఆయన కోరారు అనంతరం ప్రిన్సిపాల్ శిల్పకు సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా భారతిని సైన్స్ ఎక్స్పోజర ర్ విజిట్కు తీసుకెళ్లడానికి ఆనంద్ భాస్కర్ అవకాశం కల్పించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మడకశిర తహసీల్దార్ కార్యాలయం అకస్మిక తనిఖీ

**- మడకశిర ఇంచార్జీ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆనంద్ కుమార్**



**మడకశిర,ఏప్రిల్ 16,మనంన్యూస్:** మడకశిర తహసీల్దార్ కార్యాలయను గురువారం మడకశిర ఇంచార్జీ ఆర్‌డిఓ టి.ఆనంద్ కుమార్ అకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈతనిఖీలోభాగంగా అయన తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఎంఆర్ఐ, వీఆర్వోలు, వీఎస్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.వి ఆర్ ఓ లను ఒక్కొక్కరిని పిలిపించి మ్యూటేషన్ ఫైళ్లను పరిశీలించారు. అలాగే మ్యూటేషన్ దరఖాస్తుదారులతో వ్యక్తిగతంగా ఫోన్ ద్వారా మాట్లాడి, వారి దరఖాస్తుల స్థితి, పురోగతిని అయన స్వయాన అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న పీజీఆర్ఎస్ ఫిర్యాదులను సమీక్షించి, వాటిని నిర్ణీత గడువులో పాందర్శకంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశం చారు.రీ-సర్వే పనుల పురోగతిని పరిశీలించారు.పీపీబీ (పట్టాదార్ పాస్‌బుక్) పంపిణీ స్థితిని అయన అంచనా వేశారు.ఆర్ఓఆర్ మ్యూటేషన్లు, ఎఫ్-లైన్ పిటిషన్ల స్థితిని ఇంచార్జీ ఆర్‌డిఓ ఆనంద్ కుమార్ పరిశీలించారు.అనంతరం రెవెన్యూ అధికారులకు,సిబ్బందికిఅయన పలుసూచనలుసలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంఆర్ఐ, మండలంలోని విఆర్ ఏ లు తదితరులు పాల్గొన్నారు.



# కరికెర కేజీబీవీలో మెరిసిన ఆణిముత్యాలు

**గుడిబండ ఏప్రిల్ 16 మనంన్యూస్** : గుడిబండ మండలం కరికెర కస్తూరిబా గాంధీ బాలికల కళాశాలలో బాలికలు అత్యధిక మార్కుల సాధించి ర్యాంకుల వర్షం కురిపించారు. విద్యలో తమకు ఉన్న ప్రతిభను కనబరిచి పాఠశాలకు, ప్రిన్సిపాల్ కు, తల్లిదండ్రులకు, వారు జన్మించిన గ్రామాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చారు. దాసరపల్లి గ్రామానికి చెందిన శివమ్మ పాఠశాల చైర్మన్ వేమరాజులు కూతురు జే అను రెండవ సంవత్సరం1000 మార్కులకు 908 మార్కులు తో ఫస్ట్ ర్యాంకు సాధించింది. తనుశ్రీ 1000 మార్కులకు 873తో రెండవ ర్యాంకు సాధించింది. కే రజని 1000 మార్కులకు 862 మార్కులతో మూడవ ర్యాంకు సాధించింది. మొదటి సంవత్సరం పునీత 500 మార్కులకు 47 మార్కులు ఫస్ట్ ర్యాంకు, అమూల్య 500 మార్కులకు 398 రెండవ ర్యాంకు సాధించి విజేతలుగా నిలిచారు.



# అమరాపురంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ ను ఏర్పాటు చేయండి

**- సమాజ సేవకుడు గౌడనకుంట ఉమేష్**



**అమరాపురం,ఏప్రిల్ 16,**
**మనం న్యూస్:**

మండల కేంద్రమైన అమరాపురంలో కొత్తగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ను ఏర్పాటు చేయాల్సిందిగా అమరాపురం మండలంలోని,తమ్మడేపల్లి పంచాయతీ,గౌడనకుంట గ్రామానికి చెందిన సమాజ సేవకుడు ఉమేష్ తెలిపారు.గురువారం విలేకరులతో అయన మాట్లాడుతూ అమరాపురంలో కెనరా,యూనియన్ రెండు బ్యాంకు లు మాత్రమే ఉన్నాయని,ఆ రెండు బ్యాంకులు ఎప్పుడు కూడా రద్దీగా ఉంటాయన్నారు.ఈ నేపథ్యంలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, తద్వారా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.అమరాపురంలో కొత్తగా మరొక బ్యాంకు ఏర్పాటు చేయాలని కోరుతూ తాను (ప్రభుత్వానికి చెందిన షెడ్యూల్డ్ బ్యాంక్)ఆపరేషన్స్ విభాగంముఖ్య కార్యాలయం గుంటూరు వారికి అభ్యర్తన లేఖ వ్రాయడం జరిగిందన్నారు.తన విన్నపంనకు స్పందించిన వారు నాకు రెఫ్: 394//ఆపరేషన్స్/2026తేదీ: 08.04.2026 తనకు రిప్లై ఇవ్వడం జరిగిందన్నారు.తాను 2026,మార్చి 29న వ్రాసిన లేఖకు వారు స్పందిచడం పట్ల ఉమేష్ తన హర్షం వ్యక్తం చేసాడు.అమరాపురం గ్రామంలో కొత్త బ్రాంచ్‌ను ప్రారంభించేందుకు బ్యాంక్ ఇప్పటికే ప్రతిపాదన చేసుకుందన్నారు. ప్రస్తుతం అది ప్రక్రియలో ఉందన్నారు, భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్ బి ఐ) నుండి అనుమతి కోసం వేచి చూస్తున్నమన్నామని వారు తెలిపారన్నారు.గౌడనకుంట గ్రామం అమరాపురం నుండి సుమారు 3.3 కిలోమీటర్ల దూరంలో ఉందని, అమరాపురంలో ప్రతిపాదిత బ్రాంచ్ గౌడనకుంటతో పాటు పరిసర గ్రామాలైన తమ్మడేపల్లి, దేవగానపల్లి, నాగవనహళ్లి గ్రామాల బ్యాంకింగ్ అవసరాలను కూడా తీర్చగలమని భావిస్తున్నామని వారు తనకు లేఖ వ్రాసారన్నారు.తన అభ్యర్తనను పరిగణనలోకి తీసుకుని, నా ఫిర్యాదును పరిష్కరించినట్లుగా పరిగణించడం జరిగిందని వారు తెలిపారన్నారు.కావున తన ఫిర్యాదును ముగించినట్లుగా వారు తెలియజేసారని సమాజ సేవకుడు గౌడనకుంట ఉమేష్ తెలిపారు.

# ఢిల్లీలో ఏపీ మహిళ ప్రతినిధుల సందడి

**పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత్/లింగ బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ తుల్జాపూర్ స్వప్న**



**అనంతపురం ఏప్రిల్ 16 మనంన్యూస్ :** పార్లమెంటులో మహిళా నారీశక్తి బంధన్ అభియాన్ బిల్లు ప్రవేశపెట్టడం దేశంలో యావత్ మహిళా లోకం గర్వించే రోజుగా నిలిచిపోతుంది అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత్/లింగ బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్, తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుల్జాపూర్‌స్వప్న అన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెడుతున్న నేపథ్యంలో గురువారం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి పాల్గొనడం జరిగినది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, పెమ్మసాని, రామ్మోహన్ నాయుడుని పార్లమెంట్ నందు మహిళా ప్రతినిధులు కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత్/లింగ బలిజ వెల్ఫేర్ అండ్





డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్, తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుల్జాపూర్ స్వప్న మహిళా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. పార్లమెంటు నందు బిల్లు ప్రవేశపెట్టడాన్ని కళ్ళారా చూస్తే అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత్/లింగ బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్, తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుల్జాపూర్ స్వప్న ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.

# 'అక్షర జూనియర్ కళాశాల' అద్భుత ఫలితాలు




**అనంతపురం ఏప్రిల్ 16 మనం న్యూస్ :** ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే అద్భుత ఫలితాలు సాధించామని అక్షర జూనియర్ కళాశాల డైరెక్టర్లు ఖాజావలి, ప్రేమలత తెలిపారు. 110 మంది విద్యార్థుల్లో ఎనిమిది మంది విద్యార్థులు 460 మార్కులు సాధించినట్లు డైరెక్టర్లు ఖాజావలి, ప్రేమలత తెలిపారు. 464 మార్కులతో నలుగురు విద్యార్థులు విజయ డంకా మోగించారని డైరెక్టర్లు ఖాజావలి, ప్రేమలత ఆనందం వ్యక్తం చేశారు. ఇంతటి ఘన విజయాలు సాధించిన విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు అధ్యాపకులకు అక్షర జూనియర్ కళాశాల తరపున, అదేవిధంగా ఎస్.వి జూనియర్ కళాశాల తరపున అభినందనలు డైరెక్టర్లు ఖాజావలి, ప్రేమలత అభినందనలు తెలిపారు. అనంతపురం నుంచి హైదరాబాద్ వెళ్లే మార్గంలో నేషనల్ పార్క్ ఎదురుగా ఉన్న అక్షర జూనియర్ కళాశాల ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే అద్భుత ఫలితాలు సాధించిందని డైరెక్టర్లు ఖాజావలి, ప్రేమలత తెలిపారు. అదేవిధంగా నగరంలోని జీసస్ నగర్ ఎస్వీ డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న ఎస్.వి జూనియర్ కాలేజీ విద్యార్థులు కూడా ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ఫలితాలు సాధించారని డైరెక్టర్లు తెలిపారు.







# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



**బొమ్మనహల్లి ఏప్రిల్ 16 మనం న్యూస్ :** మండలంలోని ఉద్దేహాల్ ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలోని బీసీ కాలనీలో పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య భద్రత పైఅవగాహన కల్పిస్తూర్యాలీనిచేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని అన్నారు.అలాగే దోమలు కుట్ట కూడదు,దోమలు పుట్టకూడదు అనే నినాదం తో అవగాహన కల్పించినట్టు వారు అన్నారు. అలాగే వడ దెబ్బ నివారణ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అటెండ్ ఐసిడిఎస్ సూపర్ వైజర్ శాంతకుమారి ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్ అంగన్వాడీ కార్యకర్తలు కృష్ణవేణి లక్ష్మిదేవి నాగవేణి ఆశ కార్యకర్తలు లక్ష్మి హరిత ప్రజలు పాల్గొన్నారు.

# కేజీబీవీ మండల టాపర్‌కు సన్మానం

**బొమ్మనహాల్ ఏప్రిల్ 16 మనంన్యూస్ :** మండలం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ )లో పదవ తరగతి పరీక్షల్లో టాపర్‌గా నిలిచిన విద్యార్థికిఘనసన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎ.ఎమ్.ఓ వేణుగోపాల్ ఆనంద్ భాస్కర్ గురువారం ఆ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా మండలస్థాయిలో ఉత్తమప్రతిభకనబరిచి టాపర్‌గా నిలిచిన విద్యార్థిని వి. శ్రావణిని ఘనంగా సన్మానించారు. ఆమె ప్రతిభను అభినందిస్తూ భవిష్యత్తులో ఇంకాఉన్నతస్థానాలనుఅధిరోహించాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



# బీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలి

**అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**



**అనంతపురం ఏప్రిల్ 16 మనంన్యూస్ :** న్యూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 33 శాతం మహిళల రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ధర్నాలో గురువారం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ తరపున రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావుతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని మా మద్దతు తెలియజేసినట్లు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతరపార్టీలకు చెందినఎంపీలుకూడా పాల్గొని బీసీ మహిళలకున్యాయంచేయాలనే డిమాండ్‌నుబలంగావ్యక్తంచేశారని ఎంపీ పేర్కొన్నారు.



# వైశాలికి ఎంపీ అంబిక అభినందనలు





**అనంతపురం ఏప్రిల్ 16 మనంన్యూస్ :** ఉమెన్స్ కాండిడేట్స్ టోర్నమెంట్‌లో విజయం సాధించి ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించిన ఆర్. వైశాలికి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఎంతో మంది మహిళలకు వైశాలి స్ఫూర్తిదాయకం అని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కొనియాడారు.

# సమస్యల పరిష్కారమే పరమావధిగా జనవాణి

**రెండవ రోజు ఫిర్యాదుల స్వీకరించిన ఐడిసి డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్**

**అనంతపురం, ఏప్రిల్ 16 మనంన్యూస్ :** సమస్యల పరిష్కారమే పరమావధిగా జనవాణి కార్యక్రమాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్నారని అనంతపురం జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. రెండవ రోజు గురువారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జనవాని కార్యక్రమంలో పత్తి చంద్రశేఖర్ కృష్ణాజిల్లా డీసీఎంఎస్ అధ్యక్షుడు రామకృష్ణ, కృష్ణ పెన్నా మహిళ రీజినల్ కోఆర్డినేటర్ రావి సౌజన్య, లీగల్ సెల్ రాజశేఖర్ తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా తమకు వచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్లు చేసి సమస్యలను పరిష్కరించాలని సూచించినట్లు పత్తి చంద్రశేఖర్ తెలిపారు.



# ఎండల తీవ్రత నిర్లక్ష్యం వద్దు

**- తగు జాగ్రత్తలతోప్రాణాలను కాపాడుకుందాం - మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్**

**రాయదుర్గం ఏప్రిల్ 16 మనం న్యూస్ :** ఎల్ నినో వల్ల పసిఫిక్ మహాసముద్రంలోని ఉపరితల నీరు అసాధారణంగా వేడెక్కే సముద్రం వేడెక్కడం వల్ల వాతావరణంలోకి అధిక వేడిగాలులు విడుదలవుతుందనీ , అధిక ఉష్ణోగ్రత వల్ల వడదెబ్బ తగిలి ప్రాణాపాయ పరిస్థితులు కలుగుతాయని, తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల తీవ్ర పరిస్థితి ల నుండి బయట పడవచ్చునని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ తెలియజేశారు. రాయదుర్గం మండల పరిధిలోని మల్లాపురం గ్రామసభలో ఎండాకాలం లో వచ్చే ఆరోగ్య సమస్యలు వాటి నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక వేడి వల్ల శరీరంలోని కణాలు దెబ్బతిని, రక్తం గడ్డకట్టే ప్రక్రియలో మార్పులు వస్తాయనీ దీనివల్ల కిడ్నీలు, కాలేయం మరియు మెదడు పనితీరు ఆగిపో వచ్చునని ,చెమట ద్వారా సోడియం, పొటాషియం వంటి లవణాలు అధికంగా కోల్పోవడం వల్ల గుండె లయ తప్పుతుందన్నారు. కొన్ని లక్షణాల



ద్వారా వడదెబ్బను ముందుగా గుర్తించి రక్షణ చర్యలు తీసుకోవచ్చని సూచించారు. అధికంగా చెమట పట్టడం.చర్మం పాలిపోయి, చల్లగా ఉండటం తల తిరగడం, వాంతులు రావడం వంటి లక్షణాలు ఉంటే ప్రారంభ దశ అని, చెమట పట్టకపోవడం,చర్మం పొడిగా, వేడిగా మారుతుంది (ముఖ్యమైన గుర్తు).మతిస్థిమితం తప్పడం లేదా స్పృహ కోల్పోవడం.శ్వాస వేగంగా తీసుకోవడం, నాడి వేగం పెరగడం వడదెబ్బ తీవ్ర దశ అని వారికి వైద్య సహాయం అందేలోపు , బాధితుడిని వెంటనే నీడ ఉన్న చల్లని ప్రదేశానికి చేర్చాలనీ, స్పృహలో ఉంటేనే చల్లని నీరు లేదా తాగించాలి. స్పృహ లేకపోతే నోటి ద్వారా ఏమీ ఇవ్వకూడదనీ, ఐస్ ప్యాక్‌లను చంకలు, గజ్జలు మరియు మెడ భాగంలో ఉంచాలనీ , ఇక్కడ రక్తనాళాలు చర్మానికి దగ్గరగా ఉంటాయి కాబట్టి శరీరం త్వరగా చల్లబడుతుంది.శరీరాన్ని తడి గుడ్డతో కప్పి ఫ్యాన్ గాలి తగిలేలా చేయాలి.వెంటనే వారిని సమీప ఆసుపత్రికితరలించాలని సూచించారు. ప్రమాదం లో ఉన్న వారు ..చిన్న పిల్లలు లో చెమట గ్రంథులు పూర్తిగా వృద్ధి చెందవు . వృద్ధులు శరీర ఉష్ణోగ్రతను త్వరగా నియంత్రించుకోలేరు మరియు దీర్ఘకాలిక వ్యాధులు, గుండె జబ్బులు ఉన్నవారు, డయాబెటిస్ లేదా బిపి కోసం వాడేవారు. జాగ్రత్తలు..ప్రతి ఒక్కరూ దాహం వేయకపోయినా ప్రతి 20 నిమిషాలకు ఒకసారి నీరు తాగాలి. గ్లూకోజ్, ఓఆర్ఎస్, మజ్జిగ ఉత్తమం. లేత రంగు గల, వదులైన కాటన్ దుస్తులు మాత్రమే ధరిం చాలనీ, ప్రొటీన్ ఎక్కువగా ఉన్న ఆహారం కంటే, నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు పుచ్చకాయ వంటివి విరివిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్వేత పద్మిని , మలేరియా హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాసులు, రవి రాజు ఏ ఎన్ ఎం పార్వతి,ఎం ఎల్ ఎచ్ పి ప్రమీల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ



**కదిరి రూరల్ ఏప్రిల్ 16 మనంన్యూస్ :** కదిరి రూరల్ మండలం కుమ్మర వాండ్లపల్లి గ్రామంలో నిన్నటి రోజు జరిగిన బ్లాస్టింగ్ నందు ఇల్లు దెబ్బ తిన్న బాధితులకు రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు ఈ ఘటనలో దెబ్బతిన్న ఇళ్లలోకి బాధితులు వెళ్ళ లేక ఇంటి బయట ఉన్న కుటుంబాలను రెడ్స్ సంస్థ డైరెక్టర్ భాను జా సందర్శించి వారికి ధైర్యం చెప్పి వారికి తక్షణమే సాయం చేయాలని వారి కుటుంబాలకు నిత్యావసర సరుకులుపిల్లలకు బట్టలుమహిళలకు చీరలు రెడ్స్ సిబ్బంది ధ్వారా పంపించారు ఈ ప్రమాదంలో చనిపోయిన మాబున్ని స కుటుంబ సభ్యులకు పక్కనే ఉన్నలక్ష్మిదేవి కుటుంబానికి ఇవ్వడం జరిగింది. ఇందులో రెడ్స్ కోఆర్డి నేటర్స్ ఎల్లప్ప మెహతాజ్ స్థానిక నాయకులు గంగులప్ప పాల్గొన్నారు

# విజనరి నాయకుడి పుట్టినరోజు వేడుకలు విజయవంతం చేద్దాం

**- మెగా రక్తదానంలో పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేయండి..ప్రాణదాతలు కండి - రక్తదాతలకు 3 లక్షల ప్రమాద భీమ సౌకర్యం**

**కళ్యాణ్ దుర్గం టౌన్ ఏప్రిల్ 16 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా కంబదూరు మండలం నూతిమడుగు గ్రామ పంచాయతీలో కార్యకర్తలు, నాయకులతో టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ మండల పార్టీ నాయకులు మండల పార్టీ అధ్య క్షుడు శివన్న, గాజుల శ్రీరాములు, దండా వెంక టేషులు, లింగా సురేంద్ర, క్లస్టర్ ఇంచార్జులు సన్న తిమ్మారాయుడు, నాగరాజు, రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కొండాపురం అనిల్ చౌదరి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజేష్ లతో



కలసి సమావేశం నిర్వహించారు..తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, విజనరి లీడర్, దేశం గర్వించదగ్గ నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్బంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రజావేదిక నందు పెద్ద ఎత్తున వేడుకలతో పాటు, మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకుని పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని, రక్తదానం చేసే వారికి 3 లక్షల రూపాయలు ప్రమాద భీమ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్ర మంలో టీడీపీనాయకులు మార్కెట్ యార్డు డైరెక్టర్ బాగేపల్లి రాజా, మాజీ సర్పంచ్ నరసిం హులు, రామకృష్ణ, సత్యప్ప, అబ్దుల్లా, తిప్పేపల్లి రమణ, బయన్న, ప్రభాకర్, రఘు తదితరులు పాల్గొన్నారు

# క్రీడాకారిణి శైలజకి చేయుతనందించిన మానసధార సేవా సంస్థ



**కదిరి రూరల్ ఏప్రిల్ 16 మనంన్యూస్ :** కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న క్రీడాకారిణి శైలజకి హరీష్ స్కూల్స్ వారు నిర్వహిస్తున్న మానసధార సేవా సంస్థ ద్వారా ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఎస్ కిరణ్ గురువారం రూ. 15 వేలు చేయూతనందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్మరవాండ్ల పల్లికి చెందిన ప్రసన్న కుమార్, చంద్రకళ దంపతుల కుమార్తె శైలజ సౌత్ ఏషియన్ ఛాంపియన్‌షిప్ లో భారతదేశం తరుపున శ్రీలంకలోని కొలంబోలో ఈనెల 24వ తేదీన జరిగే అంతర్జాతీయ గోల్ షాట్ బాల్ పోటీలలో పాల్గొంటుందని, అందుకుగాను తమవంతుగా చేయూత అందించామని తెలిపారు. అంతేకాకుండా శైలజకి తమ పాఠశాలలో గత రెండు సంవత్సరాలుగా ఉచితంగా విద్యనందిస్తున్నామని చెప్పారు. భారతదేశం జట్టు తరపున శైలజ క్రీడలో అత్యంత ప్రాముఖ్యతను ప్రదర్శించి విజయంతో తిరిగి రావాలని ఆయనతో పాటు మానసధార సేవా సంస్థ నిర్వాహకులు ఎం.ఎస్. ప్రశాంత్ ఆకాంక్షించారు. అదేవిధంగా భవిష్యత్తులో శైలజ ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆశీర్వదించారు.

# పట్టుదలేనీ ఆయుధమైతే విజయంనీ బానిసవుతుంది

**జీఎస్టీ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికైన బి. ప్రీతికి ఘన సత్కారం చేసిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మరియు సభ్యులు**

**కళ్యాణ్ దుర్గం టౌన్ ఏప్రిల్ 16 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం కఠిన శ్రమ, పట్టుదల ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చని కళ్యాణ దుర్గం బిడ్డ బి. ప్రీతి నిరూపించారు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షల్లో జీఎస్టీ ఇన్‌స్పెక్టర్‌గా జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించిన బుటారి ప్రీతి ఐ/ాా బి. వెంకటేశులుని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ప్రతిభకు గౌరవం – ఆశయానికి అభినందన ఈ సందర్భంగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మాట్లాడుతూ ఒక సాధారణ గ్రామీణ నేపథ్యం నుండి వచ్చి, అత్యంత



ప్రతిష్టాత్మకమైన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడం సామాన్యమైన విషయం కాదని కొనియాడారు.విజయం అనేది అకస్మాత్తుగా వచ్చేది కాదు.. అది నిరంతర కృషి మరియు అంకితభావానికి లభించే ఫలితం. ప్రీతి సాధించిన ఈ విజయం మన ప్రాంతంలోని వందలాది మంది విద్యార్థులకు దిక్సూచిలా నిలుస్తుంది.“ అని ఆయన పేర్కొన్నారు.సత్కార కార్యక్రమంలో ఉపాధ్యాయుల సందడి ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులతో పాటు స్థానిక ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై....ప్రీతి సాధించిన విజయం వెనుక ఉన్న శ్రమను గుర్తు చేసుకుంటూ, ఆమెను మెమెంటో, శాలువాతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలుతెలిపారు.ప్రతిభను గుర్తించి ప్రోత్సహి స్తున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్‌కి సభ్యులకు ప్రీతి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఇన్ఫినిటీ ట్రస్ట్ సభ్యులు, ఉపాధ్యాయులు మరియు ఇతర ప్రముఖులు హాజరయ్యారు

# టిడిపి రాష్ట్ర మహిళా నాయకురాలు ను సన్మానించిన కూటమి నాయకులు

**కదిరి ఏప్రిల్ 16 మనం న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ బాను కు బిజెపి టిడిపి నాయకులు ఆమె నివాసగృహంలో శాలువా కప్పి పూలమాలతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ నెంబర్ విష్ణువర్ధన్ రెడ్డి కూటమి నాయకులు న్యాయవాది నాగేంద్ర, ప్రేమ్‌నాథ్‌రెడ్డి,సోమ్లానాయక్, బుదిలి సుదర్శన్, ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి హసనాపురంచంటి,డీఎల్ఆంజనేయులు,మేకలనాగార్జున, మైనార్టీ నాయకుడు ఇంతియాజ్,కడపలసోమశేఖర్‌రెడ్డి ,నందిశెట్టి బాబు, ఈడగొట్టు శ్రీనివాసులు, శ్రీనివాసులు, తిమ్మరాజు, గొడుగు నాగరాజు రియాజ్ అహ్మద్, పాల్గొన్నారు



# జనాభా గణన ప్రతి ఒక్కరూ సద్వినియం చేసుకోండి... ఎమ్మెల్యే కందికుంట

**కదిరి ఏప్రిల్ 16 మనం న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న భారతదేశ జనాభా గణన 2027 కార్యక్రమం ను నియోజకవర్గ ప్రజలందరూ తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలనీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు రోజు నుంచి స్వీయ గణన ప్రారంభమైన నేపథ్యంలో కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆయన స్వగృహం నందు స్వీయ గణన పోర్టల్ ద్వారా కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా ప్రవేశపెట్టిన ఈ డిజిటల్ విధానం ద్వారా వివరాలను నమోదు చేసి, జనరేట్ అయిన 11 అంకెల ఎస్ ఈఐడి ని ఎమ్మెల్యేకు అధికారులు చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్వీయ గణన సౌకర్యాన్ని ప్రతి కుటుంబం వినియోగిం చుకోవాలని, సులభంగా మరియు త్వరగా తమ వివరాలను నమోదు చేసుకునే





అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని స్వీయ గణనలో చురుకుగా పాల్గొని ప్రభుత్వానికి సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివిఎస్ శర్మ , కదిరి తాసిల్దార్ రెడ్డి శేఖర్ ,మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ ఎంపీడీవో పోలప్ప ఏఎస్ఓ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## పుట్టపర్తి ఆర్‌డీఓ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**పుట్టపర్తి, ఏప్రిల్ 16 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ గురువారం పుట్టపర్తిలోని రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ నిర్వహణ, రికార్డుల నమోదు విధానం, ప్రజా సమస్యల పరిష్కారంపై జరుగుతున్న పనితీరును ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు నమోదు పుస్తకాన్ని పరిశీలించిన కలెక్టర్, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భూమి వివాదాలు, మ్యుటేషన్లు, ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలకు చెందిన పెండింగ్ ఫైళ్లను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజల నుంచి వచ్చే వినతులను గడువులోగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. కార్యాలయంలోని రికార్డు గదిని తనిఖీ చేసి, దస్త్రాలను క్రమబద్ధంగా నిర్వహిస్తూ కంప్యూటరీకరణ చేపట్టాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ సేవలు ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా అందాలని, కార్యాలయానికి వచ్చే సాధారణ ప్రజలను ఇబ్బందులకు గురి చేయకూడదని అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ తనిఖీలో ఆర్‌డీఓ సువర్ణతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యానికి ఘన సన్మానం....

**శింగనమల ఏప్రిల్ 16 మనం న్యూస్:**



అనంతపురం జిల్లా కురుకుంట అంబేద్కర్ గురుకుల కళాశాలలో ఇంటర్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన సింగనమల మండలం శోధన పల్లి గ్రామానికి చెందిన డాల్ రమేష్ శివలక్ష్మి లకు చెందిన రెండవ కుమార్తె డాల్ అనురాధ ఇంటర్ పరీక్షలలో స్టేట్ ర్యాంక్ రావడంతో నేడు కురుకుంట కళాశాలలో కళాశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అనురాధకు ఘనమైన సన్మానం చేశారు. దీంతో తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి విద్యార్థిని అనురాధనా ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి ఇలా మీరు ఆదర్శం కావాలని విద్యార్థులకు ఉపాధ్యాయునీలు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు కళాశాల సిబ్బంది తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## మాయదార్లపల్లిలో బడి బాట కార్యక్రమం

**కుందుర్పి ఏప్రిల్ 16 మనంన్యూస్ :** కుందుర్పి మండలంలోని మాయదార్లపల్లి గ్రామ ప్రాథమికొన్నత పాఠశాలలో గురువారం 1 వ, తరగతి విద్యార్థులకు ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా పాఠశాల ఉపాధ్యాయుడు ,నల్లపల్లి, విజయ్ భాస్కర్ మాట్లాడుతూ .ప్రభుత్వ పాఠశాలలో అమలు అవుతున్న పథకాలు అయిన ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు, స్కూల్ బ్యాగ్, బూట్లు, రాగి జావ, చిక్కి, రుచికరమైన మధ్యాహ్న భోజనం, తల్లికి వందనం వంటి పథకాలను తల్లితండ్రులకు నిశితంగా వివరించి అవగాహన కల్పించి జన జాగృతి చేశారు. 10 మంది విద్యార్థులు పాఠశాలలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తిప్పేస్వామి, ఉపాధ్యాయులు , విజయ కుమార్, సంజీవరెడ్డి, కౌసర్ భాను, రాణి, సరోజ, కృష్ణవేణి, అంగన్వాడీ సిబ్బంది ,పారమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి సవంత్సర ఫలితాల్లో సత్తాచాటిన కుగ్రామ విద్యాకుసుమం

**–ఆకళాశాలకే ద్వితీయ స్థానంలో నిలిచిన బోయ, చిరంజీవి**



**కుందుర్పి ఏప్రిల్ 16 మనంన్యూస్ :** మండల పరిధిలోని ఓకుగ్రామం జానంపల్లి.ఆగ్రామ వాసి, బోయ, చిరంజీవి ,బైపిసి ప్రథమ ఇంటర్లో 1000మార్కులుకుగాను,935మార్కులతో కళాశాల ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ ఇంటర్లో ఎంపీసీలో 14 మంది బైపీసీలో 11 మంది సీఈసీలో 17 మంది హెచ్ఈసీలో ముగ్గురు ఉత్తీర్ణత సాధించారు. 129 మందికి 45 మంది విద్యార్థులు 34.88% ఉత్తీర్ణత పొందారు . ద్వితీయ ఇంటర్లో ఎంపీసీలో 10మంది విద్యార్థులు బైపీసీలో 20 మంది, సీఇసీలో 24 మంది హెచ్ఈసీలో 10మందిని ఉత్తీర్ణత మొత్తం 121 మందికి 64 మంది విద్యార్థులు 52. 89% ఉత్తీర్ణత సాధించారని ఆ కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. కుందుర్పి ప్రభుత్వం బాలుర జూనియర్ కళాశాలలో ప్రథమ ఇంటర్లో సిఇసిలో గౌతమ్ రెడ్డి 461,వి, అమృత 452, బి, పవిత్ర 402,ద్వితీయ ఇంటరులో బైపిసి,బి,మమత936, బి, చిరంజీవి,935,కె,గౌతమి,924,మార్కులు సాదించేలా సత్తా చాటడం విశేషం.ఏనుములదొడ్డి వాసి దివంగత కాంగ్రెస్ నాయకుడు వసంత కుమార్ ,ముద్దుల మనుముడు జానంపల్లి వాసి బోయ, చిరంజీవికీ ,అపిలేపల్లి గ్రామ సర్పంచ్ భర్త అతావుల్లా ఈసందర్భంగా అభినందించారు.

# గ్రామ సంఘం అనిమేటర్లకు 5జీ స్మార్ట్ ఫోన్ల పంపిణీ

**- డిజిటల్ సేవలకు బలోపేతం**
**- కలెక్టర్ శ్యాంప్రసాద్**



**పుట్టపర్తి, ఏప్రిల్ 16 మనం న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యాంప్రసాద్ చేతుల మీదుగా గ్రామ సంఘం అనిమేటర్లకు 5జీ స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. స్థానిక కలెక్టరేట్‌లో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పుట్టపర్తి, కొత్తచెరువు ప్రాంతాలకు చెందిన అనిమేటర్లకు ఈ ఫోన్లు అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వం 100 శాతం



నిధులతో అందజేసిన ఈ స్మార్ట్ ఫోన్లు ఎం.బి.కె లోకేష్ యాప్ వంటి ప్రభుత్వ యాప్‌ల వినియోగాన్ని సులభతరం చేస్తాయని తెలిపారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల కార్యకలాపాల్లో పారదర్శకత, వేగం పెరుగుతాయని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,311 మంది అనిమేటర్లకు ఈ ఫోన్లను దశలవారీగా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. అందజేసిన ప్రతి ఫోన్‌ను ఐఎంఈఐ నంబర్లతో పాటు బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా పకడ్బందీగా నమోదు చేసినట్లు అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.ఎన్. నరసయ్య, డీపీఎం సత్యనారాయణ, ఏపీఎంలు, గ్రామ సంఘం అనిమేటర్లు పాల్గొన్నారు.

## పాంచజన్య బ్రిలియంట్స్ పాఠశాలకు స్కూల్ ఆఫ్ ద ఇయర్ అవార్డ్

**హిందూపురం ఏప్రిల్ 16 మనం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 639 ప్రైవేటు పాఠశాలలలో పోటీలో నిలువగా అందులో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రథమంగా అత్యంత ప్రతిష్టాత్మక, విలువలతో కూడిన విద్యను అందిస్తున్న సంస్థగా, నిరంతరం విద్యాభివృద్ధికి అంకిత భావంతో సేవను అందిస్తున్న హిందూపురం పాంచజన్య



బ్రిలియంట్ పాఠశాలను 2025-26 విద్యా సంవత్సరానికి స్కూల్ ఆఫ్ ద ఇయర్ అవార్డు ఎంపిక కావడం తమకెంతో ఉత్సాహంతో నిండిన సంతోషాన్ని ఇచ్చిందని పాఠశాల అధ్యక్షులు డాక్టర్ పి..ఎస్ శ్రీనివాసులు పత్రికా ముఖంగా ఆనందాన్ని వ్యక్తపరిచినారు. ఈనెల 8వ తేదీన గుంటూరులో జరిగిన సాట్ అవార్డుల ప్రధానోత్సా వ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులకు రాష్ట్రస్థాయి అవార్డులను ప్రధానం చేయడం చాలా సంతోషమని తెలియజేశారు. అవార్డు గ్రహీతల అభినందన కార్యక్రమంలో పాఠశాల ట్రెజరర్ ఆనంద్ కుమార్, హెచ్ఎం గాయత్రి, ఏవో భాస్కర్, సూపరిండెంట్ విజయాంధ్ర, ఏ హెచ్ఎం లు శ్రీమతి శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, చాట్ ఇంచార్జ్ ఉపాధ్యాయిని సుగుణ పాల్గొన్నారు.

## మన వారసత్వాన్ని కాపాడుకుందాం..

**-మన భవిష్యత్తు బలపర్చుకొందాం**
**-జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కుందుర్పిలో ఈనెల 18న ప్రపంచ వారసత్వ దినోత్సవ, సంసృతి సందర్శన**
**- వారసత్వ పరిరక్షణ సమితి" కుందుర్పి**



**కుందుర్పి ఏప్రిల్ 16 మనంన్యూస్ :** మన వారసత్వాన్ని కాపాడుకుం దాం- మన భవిష్యత్తు తరలా కోసం వారసత్వ సంపదను బలపర్చు కొందాం అని అనంతపురం జిల్లాలోని కుందుర్పి వారసత్వ పరిరక్షణ వారు పేర్కొన్నారు. గురువారం ఈ మేరకు వారు ఒక పత్రిక ప్రకట నను విలేకరులకు విడుదల చేశారు. కుందుర్పిలో ఈనెల 18న శని వారం ఉదయం 7 గంటలకు స్థానిక గౌరమ్మ తోట లోని శివపురం అంజన్న ఆలయం నుంచి గ్రామ దేవత కుందుర్పమ్మ ఆల యం వరకు ర్యాలీ ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ క్రమంలోనే ఈ కార్యక్రమంను అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆధ్వర్యంలో ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని, సంస్కృతి సందర్శన కార్యక్రమాలు నిర్వహించ తలపెట్టారు. కుందుర్పి ప్రాంతం జిల్లాలోనే అనేక చారిత్రక అపార ఘన చరిత్ర ,కళ సంపద, వారసత్వ సంస్కృతిక సంపదలకు ప్రసిద్ధి గాంచేలా ప్రతిరూపంగా నిలిచాయి. ఈ ప్రాంతం లో ఉన్న అతి పురాతన ఆలయాలు ,అతి ఘన చరిత్ర గల శిలా శాసనాలు రాతి గొప్ప కట్టడాలు సంప్రదాయాలు మన సంస్కృతికి ప్రతీకలుగా నిలి చాయి. తద్వారా ఈ అమూల్యమైన వారసత్వ కట్టడాలను రాష్ట్ర పురావస్తు శాఖ, ప్రదర్శన పరిరక్షణ కట్టడాలుగా గుర్తించి కాపాడుతుంది. ఫలితంగా వీటిని పరిరక్షణ కోసం మన సంస్కృతి మన వారసత్వం కట్టడాల చరిత ఘనతను





ప్రజలందరికీ తెలియ జేయాలి. అనే సదుద్దేశంతో రాష్ట్ర పురావస్తు, కుందుర్పి వారసత్వ పరిరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని మరియు హెరిటేజ్ వాక్ కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం ద్వారా కుందుర్పి చారిత్రక కట్టడాలు, సంస్కృతి వారసత్వం పైన ప్రజలలో అవగాహన మరింత పెంపొందిం చడానికి యువతలో వారసత్వ కట్టడాల పరిరక్ష ణపై చైతన్యం కల్పించడానికి ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అన్నారు. హెరిటేజ్ వాక్ కార్యక్ర మం ద్వారా కుందుర్పి గ్రామంలో వెలసిన చారిత్రక ప్రాముఖ్యత కల ప్రదేశాలు,చరిత్ర గురించి నిశితంగా తెలియజేస్తారు. పాతకాలపు సంస్కృతి సంప్రదాయాలు గురించి తెలుపుతారు. వారసత్వ సంపదను ప్రతి ఒక్కరు పరిరక్షించాల్సిన అవసరం వుందని గుర్తు చేస్తారు. పర్యాటక అవకా శాలను ప్రోత్సహించడం జరుగు తుందన్నారు. ఈ హెరిటేజ్ కార్యక్రమం కుందుర్పిలో వెలసిన గౌరమ్మ తోట వద్ద వెలసిన శివపురం అంజన్న ఆలయం నుంచి చిన్న కొండ ప్రక్కన వెలిసిన జైనుల శిల్పాలు,శిలా శాసనాలు సందర్శన చేస్తారు. అనం తరం వారపు సంత మార్కెట్లోని శ్రీ బల్లే మఠం, కోట లక్ష్మీ నరసింహ ,వీరభద్ర స్వామి, ఆలయాలను సందర్శించి కుందుర్పి గ్రామ దేవత అయిన శ్రీ కుందుర్పమ్మ ఆలయం వరకు హెరిటేజ్ వాక్ కార్యక్రమం చేపట్టుతారు. కాగా ఈ బృహత్తకర కార్యక్రమంలో కుందుర్పి గ్రామ పరిసర ప్రాంతాల ప్రజలు ,విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, ప్రతినిధులు, గ్రామ పౌరులు పాల్గొని విజయవంతం చేయాలని అనంతపురం జిల్లా పరిధిలోని కుందుర్పి గ్రామ వారసత్వ పరిరక్షణ సమితి తరపున వారు పిలుపునిచ్చారు.

# నేర నియంత్రణకు సాంకేతికతే బలం.. ఎస్పీ ఎస్. సతీష్ కుమార్



### – డ్రోన్లు, సీసీ కెమెరాల వినియోగంపై దృష్టి

**పుట్టపర్తి, ఏప్రిల్ 16 (మన న్యూస్):** జిల్లాలో నేర నియంత్రణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ తెలిపారు. డ్రోన్లు, సీసీటీవీ కెమెరాల వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించి నేరాలను అరికట్టడంలో ముందడుగు వేస్తున్నామని పేర్కొన్నారు.
సిఎస్ఆర్ ఫండింగ్ కింద సికేపల్లి గ్రామానికి చెందిన దాత రామ్మూర్తి సహకారంతో రూ.7 లక్షల విలువైన 49 సీసీటీవీ కెమెరాలు, సోలార్ ప్యానెల్లు, సిమ్ కార్డులను చెన్నై కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌కు అందజేశారు. ఈ పరికరాలను రామ్మూర్తి తల్లి ముత్యాలమ్మ చేతుల మీదుగా గురువారం సికేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్పీకి అందజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రస్తుతం నైట్ విజన్ డ్రోన్లు 3, డే విజన్ డ్రోన్లు 7 కలిపి మొత్తం 10 డ్రోన్లను వినియోగంలోకి తీసుకొచ్చామని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 400 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి నేర నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలు జరిగే ప్రాంతాల్లో దృశ్యాలు రికార్డు కావడం వల్ల నేరస్తులను త్వరగా గుర్తించడం సులభమవుతుందని ఎస్పీ వివరించారు. అడ్వాన్స్ సీసీ కెమెరాలలో సౌండ్ ఫీచర్ కూడా అందుబాటులో ఉండటం వల్ల మరింత సమగ్ర పర్యవేక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. ధర్మవరం సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు, వ్యాపారులు, దుకాణదారులు తమ ఇళ్ల వద్ద, దుకాణాల వద్ద రోడ్డుపై ఫోకస్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నేరాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యతగా ఈ



పరికరాలను అందజేసిన దాత రామ్మూర్తికి ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీధర్, ఎస్సైలు సత్యనారాయణ, రిజ్వాన్, ప్రదీప్ తదితరులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం -- లాభసాటి వ్యవసాయం పై శిక్షణ

**గుత్తి, ఏప్రిల్ 16 (మనం న్యూస్):** గుత్తి మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుత్తి ఏడిఏ వెంకట రాముడు అధ్యక్షత వహించగా, మండల వ్యవసాయ అధికారి ముస్తాక్ అహమ్మద్ వ్యవసాయ శాఖ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు రైతులు ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (పి మ్ డి స్ ) మరియు హాఫ్ మూన్ పద్ధతులను అనుసరించాలని సూచించారు. అలాగే 365 రోజులు పంటలతో భూమిని కప్పివుంచే విధానం (365 డీజీసీ ) అత్యంత కీలకమని తెలిపారు. ఈ పద్ధతుల ద్వారా వర్షాధార భూముల్లో సంవత్సరం పొడవునా పలు రకాల పంటలు సాగు చేసి, రైతులు సంవత్సరానికి మూడు పంటలు పండించే అవకాశం ఉంటుందని వివరించారు. రాష్ట్రంలోని ప్రధాన పంటలకు అనుగుణంగా ఏ-గ్రేడ్ మల్టీ క్రాపింగ్ మోడల్స్‌ను అమలు చేయడం ద్వారా ప్రతి సీజన్‌లో వివిధ రకాల పంటలు పండించి రైతులకు ప్రతినెల ఆదాయం వచ్చేలా చేయవచ్చని ఏడిఏ వెంకటరాముడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు కోఆర్డినేటర్ లలిత, ఏపీసీన్ఫ్ సిబ్బంది అరుణ (డి టీ టీ ), వసుందర, రామాంజి, బాషా, రుక్మిణి, దేవి తదితరులు, అలాగే వ్యవసాయ సిబ్బంది వి ఏ ఏ , లు ఎంపీ ఓ లు, పాల్గొన్నారు.

## రాజుల ఓబుల మల్లయ్య స్వామికి విశేష పూజలు

### –ఆడ బిడ్డలు తరహాలో మారెమ్మ ఎల్లమ్మ దేవతలు రాక

**కుందుర్పి ఏప్రిల్ 16 మనం న్యూస్ :** మండల పరిధిలోని మలయనూరు గ్రామంలో వెలసిన



రాజుల దేవర,ఓబుళదేవర, మల్లయ్య దేవర స్వామి వారికి ఆలయంలో మాడుదేవళ్ళు దేవాలయంలో పూజారులు ఆధ్వర్యంలో విశేష పూజలు చేపట్టారు. గురువారం మల్లయనూరు గ్రామంకు ఆడబిడ్డలుగా గ్రామోత్సవానికి మూడు దేవుళ్ళ ఆలయానికి కొలిమి పాళ్యం గ్రామ మారెమ్మ దేవత, శీగలపల్లి ఎల్లమ్మ దేవతలు విచ్చేశారు. అంతక మునుపు మూడు దేవుళ్లకు వివిధ రకాల పూల మాలలుతో శోభాయ మానంగా పుష్ప అలంకరించారు. ఇలా ప్రతి మూడు సంవత్సరాలుకు ఆ దేవతలు గ్రామానికి విచ్చేసి రాజుల దేవర,ఓబుళ దేవర, మల్లయ్య దేవర స్వామి లు దేవాలయాల్లో మారెమ్మ దేవతకు ఎల్లమ్మ దేవతకు మూడు దేవుళ్ళ ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించినారు. ఆదిశక్తి అమ్మవార్లకు ఒడి బియ్యం సారే చీరలును దరింపజేసి విశేష పూజలు నిర్వహించినారు. అనంతరం వారి వారి గ్రామాలకు ఘనంగా దేవత మూర్తులును పల్లకిలో అధిష్టింపజేసి గ్రామోత్సవం నిర్వహించి సాగనంపినారు మలయనూరు గ్రామ ప్రజలు. ఇలా ప్రతి ఏటాపండుగ వాతావరణంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది అని ఆ గ్రామస్తులు తెలిపారు. ఇలా నిర్వహించడం వల్ల గ్రామంలో శాంతి సౌభాగ్యాలు కలుగుతాయని సకాలంలో వర్షాలు కురిసి మంచి పంటలు పండుతాయని ప్రకృతి సకల జీవరాసులు సుభిక్షంగా ఉంటాయని పెద్దల కాలం నాటి నమ్మకమం కలదని మల్లయనూరు గ్రామ ప్రజలును పాత్రికేయులుకు తెలిపారు.

## కొనసాగుతున్న జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు.

**హిందూపురం (మనం న్యూస్) ఏప్రిల్ 16:** హిందూపురం పట్టణంలోని శ్రీకంఠపురంలో ప్రజలతో మమేకమవుతూ వంట గదిలో గ్యాస్ లీక్ అయినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మహిళలకు ఫైర్ ఆఫీసర్ ప్రభాకర్ గురువారం అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలలో భాగంగా 3 వ



రోజు పట్టణంలో సాయి సుప్రీం అపార్ట్మెంటు, శ్రీకాంత అపార్ట్మెంటు, శ్రీకంఠపురం ప్రాంతాల్లో నివసిస్తున్న పలు కుటుంబాలకు వంట గదిలో గ్యాస్ లీకేజీ వల్ల ప్రమాదం జరిగినప్పుడు ఏ విధంగా మనం ధైర్యంతో ఆ సమస్య నుంచి బయటపడాలని అక్కడ ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎఫ్ లు శ్రీనివాసులు, రంజిత్ కుమార్, డి ఓ పి సురేష్ కుమార్, సిబ్బంది నాగార్జున, అశోక్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణన స్వీయ గణన పూర్తి చేసిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

### –ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపు

**పుట్టపర్తి, ఏప్రిల్ 16 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యాంప్రసాద్ జనగణన ప్రక్రియలో భాగంగా స్వీయ గణనను విజయవంతంగా పూర్తి చేశారు. పుట్టపర్తిలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జనగణన పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో తన వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపకల్పనలో జనగణన డేటా అత్యంత కీలకమని తెలిపారు. ఖచ్చితమైన గణాంకాలు ప్రభుత్వానికి సరైన నిర్ణయాలు తీసుకోవడంలో ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. ప్రజలందరూ బాధ్యతగా ఈ ప్రక్రియలో పాల్గొని, తమ కుటుంబ వివరాలను నిజాయితీగా నమోదు చేయాలని సూచించారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి స్వీయ గణన చేపట్టడం ద్వారా సమయం



ఆదా కావడంతో పాటు ప్రక్రియ సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జనగణనలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## "సార్ మాట ఇస్తున్నాం... సర్కారు స్కూల్లోనే చేరతాం"

### --21 మంది విద్యార్థుల ప్రతిజ్ఞ -- బడిబాటలో పాలసముద్రం పాఠశాలల చైతన్య ర్యాలీ...

**గోరంట్ల, ఏప్రిల్ 16 మనం న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చేరి నాణ్యమైన విద్యను అందిపుచ్చుకుంటామని 21 మంది విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. గోరంట్ల మండలం పాలసముద్రం ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఈ ప్రతిజ్ఞ కార్యక్రమం ఆకట్టుకుంది. "సార్ మాట ఇస్తున్నాం... సర్కారు స్కూల్లోనే చేరతాం" అంటూ విద్యార్థులు నినాదాలు చేస్తూ గ్రామంలో చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత, అందుతున్న సదుపాయాల గురించి ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు రామాంజుల యాదవ్ మాట్లాడుతూ, ప్రభుత్వ బడుల్లో చదివితే విద్యార్థుల భవిష్యత్తు బంగారంలా మెరుగవుతుందని తెలిపారు. నాణ్యమైన బోధనతో పాటు ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫామ్‌లు వంటి అనేక సౌకర్యాలు అందుతున్నాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా



ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. విద్యార్థుల హాజరు, నమోదు పెంపునకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరూ కలిసి కృషి చేయాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.

## గుత్తిలో శ్రీ మాసినేని సీబీఎస్ఈ పాఠశాల మెరిసిన ప్రతిభ -- విద్యార్థులకు ఘన సన్మానం

**గుత్తి ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ):** గుత్తి పట్టణ శివారులో గల శ్రీ మాసినేని సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు బుధవారం విడుదలైన సీబీఎస్ఈ పదవతరగతి ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి ఘన విజయాన్ని సాధించారు. పాఠశాల విద్యార్థులందరూ ఉత్తీర్ణులై 100% ఫలితాన్ని నమోదు చేయడం విశేషం. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన మొత్తం 8 మంది విద్యార్థులు 500 మార్కులకు గాను 400కు పైగా మార్కులు సాధించగా, 30 మంది విద్యార్థులు 350 నుండి 400 లోపు మార్కులు సాధించారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాల నుండి గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు . అక్కడ టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. అనంతరం పాఠశాలలో సంబరాలు మిన్నంటాయి. పాఠశాల కరస్పాండెంట్లు మాసినేని అమరేంద్ర, మాసినేని స్వాతి ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ప్రత్యేకంగా ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులతో కేక్ కట్ చేయించి, మిఠాయిలు పంపిణీ చేశారు."విద్యార్థులు భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో విజయాలు సాధించి, తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కల్యాణం శంకర్, వైస్ ప్రిన్సిపాల్ శ్రావ్యశ్రీ, పాఠశాల ఇన్‌చార్జులు జొన్న పవన్, కె. చంద్రశేఖర్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.



## పాలపాటి దిన్నే ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

**– రూ.1,34,828 ఆదాయం రాబడి**



**నల్లచెరువు, ఏప్రిల్ 16 మనంన్యూస్ :** మండల పరిధిలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాలపాటి దిన్నే ఆంజనేయస్వామి దేవస్థానంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 2026 జనవరి 20 నుండి ఏప్రిల్ 16 వరకు భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా మొత్తం రూ.1,34,828 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని శాంతియుతంగా, పారదర్శకంగా అధికారుల సమక్షంలో నిర్వహించినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.నరసింహ రాజు, కర్నూల్ డీసీ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ మహేష్, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, ఏప్రిల్ 16మనం న్యూస్:**



రాయదుర్గంలో నిర్వహించిన ఆర్యవేశ్యుల సమావేశంలో మంత్రి టీజీ వి భరత్,స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులుతో కలసి ఆత్మీయ సమావేశం పాల్గొన్న కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆర్యవేశ్య సంఘాల సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ::–సమాజంలో ఆర్య వైశ్యులు చాలా పద్ధతిగా ఎవరు పాటికి వారు బ్రతుకుజీవనం సాగిస్తుంటారని,వారు సమాజ శ్రేయస్సుకు పాటుపడుతూ దైవ భక్తిని కలిగి ఉంటారని వారికి కూటమి ప్రభుత్వం అన్నివేళలా అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.

## ల్లలకు నో షుగర్ - నో సాల్ట్ - నో ఆయిల్ ఆహారం యొక్కప్రాముఖ్యతపై అవగాహన



**పరిగి (మనం న్యూస్) ఏప్రిల్ 16:** స్థానిక నియోజక వర్గం పరిగి మండలంలోని పరిగి సెక్టార్లో 8 వ పోషణ పక్వాడా కార్యక్రమాన్ని సిడిపీఓ శాంత లక్ష్మీ ఆధ్వర్యంలో పరిగి మండలంలోని పరిగి నాలుగు ఐదు సెంటర్లలో మరియు వెలుగు ఆఫీస్ లో నిర్వహించారు. పోషణ పక్వాడ కార్యక్రమాలు ఏప్రిల్ 9 నుండి ఏప్రిల్ 23 వరకు 15 రోజులు నిర్వహించిన ముఖ్య అంశము మొదటి ఆరు సంవత్సరాల పిల్లల మెదడు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం బుధవారం పోషణపై చర్చలో గర్భిణీలు తీసుకోవాల్సిన పోషకాహారం మొదటి 1000 రోజుల సంరక్షణ యొక్క ప్రాముఖ్యత పిల్లలకు నో షుగర్ నో సాల్ట్ నో ఆయిల్ ఆహారము యొక్క ప్రాముఖ్యత గురించి చెప్పారు. టిడిపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి, సూర్యనారాయణ, గంగాధర తదితర నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఉద్దేశం మనం అందరం అర్థం చేసుకుని ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండాలని స్క్రీన్ సమయం తగ్గించుకోవాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు లలితమ్మ ,శంకరమ్మ , అంగన్వాడి కార్యకర్తలు పద్మావతి, లక్ష్మీ నరసమ్మ ,దేవి, అనిత గర్భవతులు, బాలింతలు లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.

## పురంలో 3వ రోజు జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు

**– గ్యాస్ లీక్ పై అవగాహన కల్పించిన ఫైర్ సిబ్బంది**



**హిందూపురం ఏప్రిల్ 16 మనం న్యూస్** పట్టణంలోని శ్రీకంఠపురంలో ప్రజలతో మమేకమవుతూ వంట గదిలో గ్యాస్ లీక్ అయినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మహిళలకు అవగాహన కల్పించారు ఫైర్ ఆఫీసర్ ప్రభాకర్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలలో భాగంగా 3వ రోజు పట్టణంలో సాయి సుప్రీం అపార్ట్మెంటు, శ్రీకాంత అపార్ట్మెంటు, శ్రీకంఠపురం ప్రాంతాల్లో నివసిస్తున్న పలు కుటుంబలకు వంట గదిలో గ్యాస్ లీకేజీ వల్ల ప్రమాదం జరిగినప్పుడు ఏ విధంగా మనం ధైర్యంతో ఆ సమస్య నుంచి బయటపడాలని అక్కడ ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ముఖ్యంగా ఎల్పిజి వాడకం పూర్తి అయిన వెంటనే రెగ్యులేటర్ వాల్వా ఆర్పి వేయాలి. పైపు నందు గ్యాస్ లీక్ అవుతుందో లేదో చెక్ చేసుకోవాలి. వంటగదిలో కిరోసిన్ పెట్రోల్ వంటివి ఉంచుకోరాదు. గ్యాస్ లీక్ అయినప్పుడు ఎలక్ట్రికల్ స్విచ్లు ఆన్ /ఆఫ్ చేరాదని తెలిపారు. అదేవిధంగా అపార్ట్మెంట్లో ప్రమాదాలు జరిగినప్పుడు లిఫ్ట్ వాడకూడదు, మెట్లు మార్గమని రావాలన్నారు. ముఖ్యంగా ఇలాంటి సందర్భంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కరపత్రాలను పంపిణీ చేశారు. అదేవిధంగా డెమో ద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎఫ్ లు శ్రీనివాసులు, రంజిత్ కుమార్, డి ఓ పి సురేష్ కుమార్, సిబ్బంది నాగార్జున, అశోక్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## జనాభా గణన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోండి: ఎమ్మెల్యే కందికుంట




**కదిరి ఏప్రిల్ 16 మనం న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న భారతదేశ జనాభా గణన 2027 కార్యక్రమం ను నియోజకవర్గ ప్రజలందరూ తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలనీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు రోజు నుంచి స్వీయ గణన ప్రారంభమైన నేపథ్యంలో కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆయన స్వగృహం నందు స్వీయ గణన పోర్టల్ ద్వారా కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా ప్రవేశపెట్టిన ఈ డిజిటల్ విధానం ద్వారా వివరాలను నమోదు చేసి, జనరేట్ అయిన 11 అంకెల ఎస్ ఈ ఐ డి ని ఎమ్మెల్యేకు అధికారులు చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్వీయ గణన సౌకర్యాన్ని ప్రతి కుటుంబం వినియోగించుకోవాలని, సులభంగా మరియు త్వరగా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని స్వీయ గణనలో చురుకుగా పాల్గొని ప్రభుత్వానికి సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివిఎస్ శర్మ , కదిరి తాసిల్దార్ రెడ్డి శేఖర్ ,మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ ఎంపీడీవో పోలప్ప ఏఎస్ఓ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై నైట్ విజన్ డ్రోన్ కెమెరాలతో పరిశీలన



**హిందూపురం (మనం న్యూస్) ఏప్రిల్ 16:** జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులు, ఓపెన్ డ్రింకింగ్ పై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. బుధవారం రాత్రి నైట్ విజన్ డ్రోన్ కెమెరాలతో పోలీసు శాఖ ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించింది. హిందూపురం పట్టణం, మోడల్ కాలనీలో హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, ఎస్సైలు శ్రీధర్, నరేంద్ర తన సిబ్బందితో కలిస ప్రధానమైన ప్రాంతాలలో నిఘా నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అక్రమ కార్యకలాపాలు, మరియు ప్రజా భద్రతకు విఘాతం కలిగించే



పరిస్థితులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పలు ప్రాంతాలలో నైట్ విజన్ డ్రోన్ ద్వారా అ ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితులు, మార్గాలు, మరియు అనుమానాస్పదగా కనిపించే చలనాలను రికార్డు చేయడం జరిగింది. పోలీసు అధికారుల సమాచారం ప్రకారం, ఇటువంటి డ్రోన్ పర్యవేక్షణలు తరచుగా నిర్వహించడం ద్వారా మండలంలో నేర కార్యకలాపాలను అరికట్టడంలో పెద్దగా ఉపయోగపడుతుందని, ప్రజలు ఎటువంటి అనుమానాస్పద చలనం గమనించినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## బడి లో చేరుదాం -- బాగుపడదాం" పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ శ్యాంప్రసాద్

**–16 నుంచి 23 వరకు ప్రత్యేక ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహణకు ఆదేశాలు**



**పుట్టపర్తి, ఏప్రిల్ 16 మనం న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంపునకు "బడి లో చేరుదాం -- బాగుపడదాం" పేరుతో నిర్వహించనున్న ప్రత్యేక ఎన్రోల్మెంట్ డ్రైవ్ పోస్టర్‌ను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యాంప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 16 నుంచి 23వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక ఎన్రోల్మెంట్ డ్రైవ్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న బడి వయసు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో 5వ తరగతి, 8వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులందరిని తప్పనిసరిగా ఉన్నత పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్ఎంటీలు, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లు బాధ్యతగా వ్యవహరించి, విద్యార్థుల నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. కృష్ణప్ప, సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ అధికారి, పుట్టపర్తి, కొత్తచెరువు మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

### వామ్మో...? టూ వీలర్‌పై ఆరుగురు..!

## ప్రయాణం ప్రమాదకరం

**–సోషల్ మీడియాలో వీడియో వైరల్**



**సత్యసాయి జిల్లా ఏప్రిల్ 16 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో ఓ టూ వీలర్‌పై ఆరుగురు ప్రయాణించిన ఘటన సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ వీడియో చూసినవారు ఆశ్చర్యంతో పాటు నవ్వులు పూయిస్తున్నప్పటికీ, ప్రమాదం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల ప్రకారం, ఓ వ్యక్తి టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై ఐదుగురిని ఎక్కించుకొని ప్రయాణిస్తుండగా, వెనుక భాగంలో కర్రలను కట్టి ప్రమాదకరంగా వాహనం నడిపాడు. వేగంగా ముందుకు సాగుతున్న సమయంలో కర్రలు విరిగితే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉన్నప్పటికీ, అతడు ఏ మాత్రం పట్టించుకోకుండా ప్రయాణం కొనసాగించాడు. ఈ దృశ్యాన్ని గమనించిన కొందరు యువకులు వెనుక నుంచి హెచ్చరించినా, డ్రైవర్ స్పందించకుండా వెళ్లిపోవడం గమనార్హం. ట్రాఫిక్ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ ప్రాణాలకు ముప్పు కలిగించేలా ఈ ప్రయాణం సాగింది. సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్లు సరదాగా స్పందిస్తున్నా, చాలా మంది మాత్రం ఇటువంటి ప్రమాదకర చర్యలను ఖండిస్తున్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి నిర్లక్ష్య డ్రైవింగ్ ప్రాణాపాయానికి దారితీస్తుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## జాతీయ స్థాయి సదస్సుకు మున్సిపల్ కమిషనర్ హాజరు

**హిందూపురం (మనం న్యూస్) ఏప్రిల్ 16.:** గోవా రాష్ట్ర రాజధాని పనాజీలో ప్రస్తుతం జరుగుతున్న జాతీయ స్థాయి సదస్సుకు హిందూపురం మున్సిపల్ కమిషనర్ వి. మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా వివిధ నగరాల అభివృద్ధి, పట్టణ పాలనలో ఆధునిక పద్ధతులు, స్వచ్ఛత, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సేవల సమర్థవంతమైన అమలు వంటి అంశాలపై నిర్వహించిన సమావేశంలో కమిషనర్ పాల్గొన్నారు. సదస్సులో పట్టణ అభివృద్ధి సంబంధిత ఉత్తమ పద్ధతులు, సాంకేతిక వినియోగం, స్మార్ట్ సిటీ విధానాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు వంటి అంశాలపై చర్చలు జరిగాయి. ఈ చర్చల ద్వారా హిందూపురం పట్టణ అభివృద్ధికి ఉపయోగపడే పలు సూచనలు, అనుభవాలను కమిషనర్ వి. మల్లికార్జున సేకరించారు. ఈ సమావేశంలో పాల్గొనడం ద్వారా హిందూపురం మున్సిపాలిటీ సేవలను మరింత మెరుగుపర్చడానికి కొత్త ఆలోచనలు, ప్రణాళికలను అమలు చేయడానికి దోహదపడుతుందని ఆయన తెలిపారు.



## బసినేపల్లి గ్రామంలో ఘనంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్

**– విద్యార్థుల ఆటపాటలతో అన్యువల్ డే వేడుకలు**

**గుత్తి , ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ):** మండల పరిధిలోని బసినేపల్లి గ్రామంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాఠశాల విద్యా కమిటీ సభ్యులు సంయుక్తంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. "మన ఊరు -- మన బడి" కార్యక్రమం భాగంగా గ్రామంలోని వీధుల వెంట ర్యాలీ నిర్వహిస్తూ, గ్రామ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు విద్య ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో లభించే సౌకర్యాలు, నాణ్యమైన బోధనపై వివరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఐదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమంతో పాటు అన్యువల్ డే వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ఆటపాటలతో అందరిని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.



## గ్రామసభల్లో ఉపాధి పనులు గుర్తింపు..



**గాండ్లపెంట, ఏప్రిల్ 16(మనం న్యూస్)** రైతుల భాగస్వామ్యం.. జల సంరక్షణ అనే అంశంపై గురువారం అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని గొడ్డు వెలగల, తుమ్మల బైలు, పెద్ద తండా గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. అనంతరం భూగర్భ జలాలు పెంపొందించే దిశగా చేపట్టాల్సిన పనులను ఈ గ్రామ సభల్లో అధికారులు పనులను గుర్తించారు. ముఖ్యంగా నీటి కుంటలు, చెక్ డ్యాములు, ఫారం ఫండ్స్ తదితర పనులను ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్నట్టు తెలియజేశారు. అనంతరం అధికారులు సంపద కేంద్రాలను పరిశీలించారు. ముఖ్యంగా ప్రతిరోజు చెత్త సేకరణ జరగాలని ఎంపీడీవో సిబ్బందికి సూచించారు. ఈ గ్రామ సభల్లో ఎంపీడీవో రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో పద్మనాభరెడ్డి, ఏవో షాదాబ్, ఏపీవో చంద్రశేఖర్, ఈసీ ఆనంద్, గ్రామ కార్యదర్శి హనుమంతు రెడ్డి, సాధిక్ భాష,సాంకేతిక సిబ్బంది, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన వైసీపీ నాయకులు



కదిరి రూరల్ ఏప్రిల్ 16 మనం న్యూస్ కదిరి రూరల్ పరిధిలోని కుమ్మరవాండ్లపల్లిలో పేలుడు ఘటనలో మృతి చెందిన డ్రైవర్ విశ్వనాథరెడ్డి మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆ కుటుంబాలకు గురువారం వైసిపి రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ డాక్టర్ బత్తల హరిప్రసాద్ లు వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు మృతుడు డ్రైవర్ విశ్వనాథ్ రెడ్డి ఎన్ పి కుంట మండలం గోవిందరాజు పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి కావడంతో ఎన్పీకుంట మండల నాయకులు కార్యకర్తలు ఆ కుటుంబానికి పరామర్శించి ధైర్యంగా ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి కుంట మండల కన్వీనర్ రంగారెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవయ్య కదిరి ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి వైసీపీ రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జైనుల మండల కన్వీనర్ మణికంఠ నాయక్ ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## "పార్లమెంట్‌లో మహిళా బిల్లుకు మద్దతుగా మంత్రి సవిత బృంధం...

**–"పార్లమెంట్‌లో మహిళా బిల్లుకు మద్దతుగా మంత్రి సవిత బృందం..**

**గోరంట్ల ఏప్రిల్ 16మనం న్యూస్ :** దేశవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తిస్తున్న మహిళా బిల్లుకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మహిళా ప్రజా ప్రతినిధులు న్యూఢిల్లీలో సందడి చేశారు. మంత్రి సవిత నేతృత్వంలో మహిళా ప్రతినిధుల బృందం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొని, మహిళా బిల్లుపై జరిగే చర్చను వీక్షించనున్నారు. కేంద్ర ప్రభుత్వం నేడు పార్లమెంట్‌లో 33 శాతం రిజర్వేషన్లతో మహిళా బిల్లును ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఈ రోజు సువర్ణాక్షరాలతో నిలిచిపోతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. మంత్రి సవితతో పాటు మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, పలువురు మహిళా ఎమ్మెల్యేలు ఈ బృందంలో ఉన్నారు. మహిళల రాజకీయ సాధికారతకు ఈ బిల్లు కీలక



మైలురాయిగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. న్యూఢిల్లీలోకి చేరుకున్న ఈ బృందానికి గురువారం ఉదయం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అతిథ్యమిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. మహిళా సాధికారతకు దోహదపడే ఈ బిల్లు త్వరలో ఆమోదం పొందాలని ప్రతినిధులు ఆకాంక్షించారు.

## అంబేద్కర్ సర్కిల్లో చలివేంద్ర కేంద్రం ప్రారంభం

**హిందూపురం (మనం న్యూస్) ఏప్రిల్ 16:** ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సేవాస్ఫూర్తితో టిడిపి తాజా మాజీ కౌన్సిలర్ సతీష్ కుమార్ సౌజన్యంతో పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లోచలివేంద్ర కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నందమూరిబాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర రిబ్బన్ కట్ చేసి చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రారంభ సందర్భంగా చల్లని తాగునీరుతో పాటు మజ్జిగ. రస్నా లాంటి పానీయాలు పంపిణీ



చేశారు. తొ లు త డాక్టర్ సురేంద్ర చేతుల మీదుగా ప్రజలకు తాగునీటిని అందించారు. డాక్టర్ సురేంద్ర మాట్లాడుతూ పట్టణానికి నిత్యం గ్రామీణ ప్రాంతాలతో పాటు దూర ప్రాంతాల నుండి ప్రజల విరివిగా విచ్చేస్తుంటారని ప్రస్తుతం వేసవికాలం కావడంతో తాగునీటి కోసం కాస్త ఇబ్బందులు పడుతుంటారని అలాంటి తరుణంలో జనసంచార ప్రాంతాలలోఉచిత చలివేంద్ర కేంద్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఇంకా రెండు నెలల పాటు వేసవి తాపం తాండవిస్తుందని అలాంటి తరుణంలోచలివేంద్ర కేంద్రాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పట్టణానికి నడిబొడ్డున అంబేద్కర్ సర్కిల్ లో తాజా మాజీ కౌన్సిలర్ సతీష్ కుమార్ ఎంతో దృఢ సంకల్పంతో చలివేంద్ర కేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషమని పేర్కొంటూ సతీష్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ డి.ఈ. రమేష్ కుమార్. టిడిపి నాయకులు అమర్నాథ్. బాచి. డైమండ్ బాబా అజ్మత్. సుమోసినా. కింగ్ షఫీ. కిరోసిన్ బాబా. అన్వర్. జంగాలపల్లి సాయి. బుల్లెటరవి..మహేంద్ర కుమార్. నరసప్ప. సద్లపల్లి నాగరాజ్. కొటిపి నాగరాజ్. సిగుపల్లి నాగప్ప. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తమ భూములకు రస్తా చూపించి , రక్షణ కల్పించండి

**పుట్టపర్తి ఏప్రిల్ 16 మనం న్యూస్ :**
పుట్టపర్తి మండల పరిధిలోని కోవెల గుట్టపల్లి గ్రామంలో ఉన్న రైతులు తమ పంట పొలాలకు రస్తా చూపించాలని ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. గురువారం ఆ గ్రామ రైతులు ఆర్డీవో సువర్ణకు తమ సమస్యలను వివరించారు. తమ పూర్వీకుల కాలం నుంచి ఇప్పటివరకు గ్రామం నుంచి మా పంట పొలాలకు వెళ్లే రహదారి ఒకరి పొలాల్లో ఒకరు వెళుతూ ఉండేవారమని, పంట పొలాలలో దారి విడుచుకోవడం జరిగిందన్నారు. అయితే ఇటీవల కాలంలో గ్రామంలో కొంతమంది రైతులు ఆర్థిక ఇబ్బందుల వల్ల వారి పొలాలను వేరే గ్రామాలకు చెందిన వ్యక్తులకు అమ్ముకోగా, అక్కడ భూమి కొన్న రైతులు రామప్ప, శ్రీనివాసులు, వెంకటరాముడు మీకు దారి లేదని దారిని సైతం ఆక్రమించారని, వారి పొలాల్లో వెలితే తమపై దాడులు చేస్తామని బెదిరిస్తున్నారని, మా భూములు సైతం ఆక్రమించడానికి చూస్తున్నారని తెలిపారు. ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ రహదారులు మా గ్రామ సమీపంలో నిర్మించారన్నారు. ఆ రహదారి ఉందని తమ గ్రామం నుంచి వెళ్లే రహదారి వారు ఆక్రమించుకున్నారని తెలిపారు. మీ వద్ద ఏమైనా



ఆధారాలు ఉంటే తీసుకురండి అంటూ దౌర్జన్యం చేస్తున్నారన్నారు. తమకు న్యాయం చేయాలని ఆర్డీవో కార్యాలయంలో విన్నవించారు. అధికారులు స్పందించి తమ రస్తా సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆ గ్రామ రైతులు వెంకటేష్, ఆంజనేయులు, శ్రీరాములు, నారప్ప, సత్యనారాయణ, ఆదినారాయణ, సాయిరాం, ఆదిమూర్తి, తిరుపాలు, వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.

## కందుకూరుపల్లిలో పోషణ పక్వాడ కార్యక్రమం

**– సముతుల ఆహారంతో ... సంపూర్ణ ఆరోగ్యం!**

**– ఏసిడిపిఓ రెడ్డీ రమణమ్మ, సూపర్వైజర్ గంగాదేవి!**

**అమడగూరు ఏప్రిల్ 16మనం** న్యూస్: మండల పరిధిలోని కందుకూరు పల్లి అంగన్వాడి కేంద్రంలో ఏ సి డి పి ఓ రెడ్డి రమణమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాదేవి ఆధ్వర్యంలో గురువారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. పోషణ పక్కవాడ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు , గర్భిణీ స్త్రీలు, బాలింతలు టెలివిజన్, సెల్ ఫోన్లు ఎక్కువగా వినియోగించడం వల్ల అనారోగ్యాలకు గురవుతరని, వాటి వల్ల ఎన్నో అనార్థాలకు దారి తీస్తుందన్నారు. వీటిని వినియోగించడం, తగ్గిస్తే మంచి ఆరోగ్యం వంతులుగా తయారవుతారన్నారు. ఈ సందర్భంగా ఏ సిడిపిఓ రెడ్డి రమణమ్మ, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ గంగాదేవి లు మాట్లాడుతూ రోజువారి ఆహారంలో భాగంగా పప్పు ధాన్యాలు, పప్పులు, కూరగాయలు, పండ్లు, పాలు, వంటి పోషకాలు సమతుల్యంగా ఉండాలని వారు తెలిపారు. అలాగే చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు,



బాలింతలకు ఆహారం ఎలా తయారుచేసి ఎలా వినియోగించు కావాలి అన్న వాటిపై అవగాహన నిర్వహించారు. అలాగే ఇంట్లో లభ్యమయ్యే వ్యర్థ పదార్థాలతో చిన్నారులకు ఉపయోగపడే విధంగా బొమ్మలు ఎలా తయారు చేయాలో చిన్నారుల తల్లిదండ్రులకు డెమో ద్వారా అర్థమయ్య రీతిలో చూపించి అవగాహన నిర్వహించారు. గ్రామంలో అంగన్వాడి కేంద్రాలకు బొమ్మలు, కథలు, పుస్తకాలు, ప్రీస్కూల్ విద్యకు సంబంధించిన మెటీరియల్ తో పాటు, మౌలిక సదుపాయాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు తులసి, విజయలక్ష్మి, జయమ్మ, నాగవేని, భారతి, చంద్రకల,ఐ సి డి ఎస్ సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# ఘోర రోడ్డు ప్రమాదం - జెసిబి ఢీకొని ఇద్దరు విద్యార్థులకు తీవ్రంగా గాయాలు

– ఒకరి పరిస్థితి విషమం – బెంగళూరు ఆసుపత్రికి తరలింపు.



**హిందూపురం (మనం న్యూస్) ఏప్రిల్ 16:** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణ పరిధిలో మరోసారి జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర కలకలం రేపింది. చౌడేశ్వరి కాలనీ -- కొట్నూరు మధ్య ఉన్న పెట్రోల్ బంక్ సమీపంలో జెసిబి యంత్రం మరియు ద్విచక్ర వాహనం ఢీ కొన్న ఘటనలో ఇద్దరు యువ విద్యార్థులు తీవ్రంగా గాయపడటం స్థానికులను కలచివేసింది. వివరాలలోకి వెళ్తే... హిందూపురం సమీపంలోని బిట్ కాలేజీలో ఫైనల్ ఇయర్ చదువుతున్న అనిల్ కుమార్ (తండ్రి: రంగప్ప, నివాసం: గోరంట్ల) మరియు భరత్ చంద్ర (తండ్రి: రామచంద్ర, నివాసం: నీలకంఠాపురం, మడకశిర) అనే ఇద్దరు స్నేహితులు కాలేజీ నుండి హిందూపురం వైపు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా చౌడేశ్వరి కాలనీ -- కొట్నూరు మధ్య ఉన్న పెట్రోల్ బంక్ వద్ద వస్తున్న జెసిబి యంత్రం మరియు బైక్ ఢీ కొట్టినట్లు సమాచారం. ఢీకొన్న దెబ్బలు తీవ్రంగా ఉండటంతో ఇద్దరు విద్యార్థులు రోడ్డుపై బలంగా పడిపోయారు. ప్రమాదం జరిగిన క్షణాల్లోనే వారు రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతూ కనిపించడంతో అక్కడున్న ప్రజలు స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని అత్యవసరంగా హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు ప్రాథమిక చికిత్స అందించినప్పటికీ, అనిల్ కుమార్ శరీరానికి తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి అత్యంత విషమంగా మారింది. దీంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే బెంగళూరుకు తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. మరోవైపు భరత్ చంద్రకు కాలుకు తీవ్ర గాయాలు కావడంతో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారు. ఆయన పరిస్థితి స్థిరంగా ఉన్నప్పటికీ, ఇంకా వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలనలు నిర్వహించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి దారితీసిన ఖచ్చితమైన కారణాలపై విచారణ కొనసాగుతోంది. తరచూ జరుగుతున్న ఈ తరహా ప్రమాదాలు రోడ్డు భద్రతపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. వేగం, నిర్లక్ష్యం, ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన లేకపోవడం వంటి అంశాలు అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకుని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# కళ్యాణదుర్గంలో ఏపీ జెఏసి తాలుకా కమిటీ ఎన్నికలు

.



**కుందుర్పి ఏప్రిల్ 16 మనం న్యూస్ :** కళ్యాణదుర్గం ఎపి జెఏసి సంఘం కార్యాలయంలో గురువారం కంబదురు తాలూకా ఎపిజెఏసి నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈక్రమము లోనే కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధి లోని కుందుర్పికి చెందిన ఆరోగ్య శాఖ ఉద్యోగి మధుబాబును కొశాదికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.ఉపాధ్యాయులు కృష్ణమూర్తి ఇంచార్జి ఎంపీడీఓ, శంకర్ లును ఇద్దరని వైస్ చైర్మన్ గా , ఇఓఆర్డి పి,రామాంజినేయులు, హరీష్ లును ఎగ్జిక్యూటివ్ మెంబెర్ లుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నిక కాబడిన వారు మాట్లాడుతూ. ఉద్యోగం సమస్యలు పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. తమపై ఉన్నత స్థాయి ఉద్యోగ సంఘం నాయకులు తమపై నమ్మకం వుంచి పదవిని ఎన్నుకొన్నందుకు వారికి ఈ సందర్భంగా తాము ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన ఏపీ జెఏసి కమిటీ కోశాధికారి కోశాధికారి మధుబాబుకు పూలమాలలు వేసి దుశాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ రథంపైన పాఠశాల విద్యార్థులుకు అవగహన

**కుందుర్పి ఏప్రిల్ 16 మనం న్యూస్ :** మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో గురువారం స్వచ్ఛరథం పైన విద్యార్థులుకు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రాధానోపాధ్యాయుడు మాట్లాడుతూ.స్వచ్ఛ రథం కాన్సెప్ట్ ను నిశితంగా వివరించారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు, బి సి, తిమ్మప్ప ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానంగా ప్లాస్టిక్ వస్తువులు ఇచ్చి వాళ్లకు కావలసిన వస్తువులు తీసుకెళ్లాడానికి సబ్బులు పేస్టులు, పెన్నులు, మొదలగు వస్తువులు అనుకూలంగా ఉంటాయాని తెలియజేశారు. ప్రతి నెల గురువారం స్వచ్ఛ రథం అపిలేపల్లి గ్రామానికి వస్తుందని తెలిపారు. విద్యార్థులుకు అవసరమైన వస్తువులును ఇచ్చ చెత్త సేకరించారు. గ్రామ పరిసరాల్లో పరిశుభ్రత పాటించడమే స్వచ్ఛ రథం లక్ష్యంని పేర్కొన్నారు.స్వచ్ఛ రథంలో ప్లాస్టిక్ వస్తువులు ఇచ్చి వస్తువులు తీసుకెళ్లాడాని అవకాశం ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

